ప్రజాశక్తి

మంగళవారం 1 ఆగస్టు 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

విశాఖ గోడు పట్టేనా !

◆ నేడు నగరానికి రానున్న సిఎం జగన్ ◆ స్టీల్‌ప్లాంట్, పంచగ్రామాలు, ఐటి సంగతేంటి ?

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

2019లో వైసిపి రాష్ట్రంలో అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్నాక పలుమార్లు విశాఖ నగరానికి వచ్చి వెళ్లినా కీలకమైన సమస్యలపై మాత్రం ఆయన నోరుమెదిపింది లేదు. ఎన్నికల వాతావరణం అలుముకున్న తరుణాన ఆయన మంగళవారం విశాఖకు వస్తున్న సందర్భంగా ఈసారైనా స్పందిస్తారా ? అన్న చర్చ ప్రస్తుతం జిల్లా అంతటా నడుస్తోంది. మంగళవారం ఉదయం 10.30 గంటలకు విశాఖలో సిఎం అడుగుపెట్టి మధ్యాహ్నం 1.45 గంటల వరకూ పలు కార్యక్రమాల్లో బిజీగా గడపనున్నారు. గతంలోని ఆయన పర్యటనకూ, నేటికీ ప్రధాన తేడా ఏమిటంటే 2024 ఎన్నికల వాతావరణం ఈసారి కాసింత అలముకుంది. 2019లో విశాఖ, ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి తాను చేపట్టబోయే వాటిలో పంచగ్రామాల సమస్య పరిష్కారం, స్టీల్‌ప్లాంట్ సంస్థను రక్షించుకోవడం, ఐటి సంస్థలను విశాఖకు రప్పించుకోవడం వంటివి అనేకం ఉన్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో ఇవే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు సవాల్‌గా ఎదురు నిల్చొన్నాయి.

ఏర్పాట్లును పరిశీలిస్తున్న మంత్రి అమర్‌నాథ్

ఈ సమస్యలపై ఎలా స్పందిస్తారు?

సుమారు 900 రోజులుగా వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కార్మికులు, విశాఖ ప్రజానీకం పోరాడుతూ ప్లాంట్ రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా నిలవాలని కోరుతున్నారు. జగన్ తాజా పర్యటనలోనైనా అటువైపు చూస్తారా ? అన్న ఆసక్తి అందరిలో నెలకొంది. అలాగే పంచ గ్రామాల సమస్యపై ఎందుకు సిఎం చొరవ చేసి పరిష్కరించడం లేదన్న ప్రశ్న ఆ ప్రాంత రైతుల నుంచీ వినిపిస్తోంది. ఈ భూములపై పేద రైతులకు దక్కాల్సిన హక్కుల విషయంలో జగన్ ప్రభుత్వమూ మీనమేషాలు లెక్కిస్తుందన్న విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఐటి రంగ అభివృద్ధి ఏడాదిలోపే పూర్తిచేస్తానని చెప్పిన వైఎస్ జగన్ కొత్త సంస్థల కోసం చెప్పుకోదగ్గ కృషిచేసిన దాఖలా కానరావడం లేదు. రుషికొండ ఐటి హిల్స్‌పై మిగతా 2లో..

అదానీ గంగవరం పోర్టును ముట్టడించేందుకు పాదయాత్రగా వెళ్తున్న కార్మికులు

అదానీ గంగవరం పోర్టు ముట్టడి

వేలాదిగా తరలివచ్చిన ఉక్కు కార్మికులు వార్త మెయిన్‌లో..

అధికారులకు వినతుల వెల్లువ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ కలెక్టరేట్‌లోనూ, జివిఎంసి ప్రధాన కార్యాలయంలోనూ చేపట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి సోమవారం వినతులు వెల్లువెత్తాయి. జివిఎంసికి 92 ఆర్జీలు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. అలాగే కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమానికి 299 వినతులు వచ్చాయి. అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాని జెసి విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. పోలీసు కమిషనరేట్‌లో నిర్వహించిన పోలీసు స్పందనకు 53 ఫిర్యాదులు అందాయి.

మహిళలపై హింసను అరికట్టాలి

▶ వార్త 5లో..

రైతాంగ సమస్యలపై ముఖ్యమంత్రికి లేఖ

▶ వార్త 5లో..

సమస్యలను పరిష్కరించాల్సిందే..

◆ విశాఖ, అనకాపల్లిల్లో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల భారీ ధర్నాలు

◆ ఉద్యోగ భద్రత, కనీస వేతనం కల్పించాలని డిమాండ్

విశాఖలో మాట్లాడుతున్న రమాదేవి

ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేసి ప్రతి నెలా ఐదో తేదీలోపు వేతనాలు, బిల్లులు చెల్లించాలని, ప్రభుత్వమే వంట గ్యాస్ సరఫరా చేయాలని, ప్రమాద బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో సోమవారం భారీ ధర్నాలు జరిగాయి. వందలాది మంది మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొని తమ సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద పెట్టున నినదించారు.

విశాఖ కలెక్టరేట్ : విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన ధర్నాలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. 20 సంవత్సరాల నుంచి ఈ పథకంలో పనిచేస్తున్నా కనీస వేతనం ఇవ్వకపోవడం దారుణమన్నారు. మార్కెట్‌లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలను పెంచి ఇవ్వాలని, మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. పథకాన్ని అక్షయపాత్ర వంటి స్వచ్ఛంద, ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదన్నారు. మంచినీరు, వంటషెడ్, వంట పాత్రలు, గ్యాస్ స్టవ్ తదితరాలను ప్రభుత్వమే సమకూర్చాలని కోరారు. పాడైపోయిన కోడిగుడ్లు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. వర్కర్లపై మిగతా 2లో..

అనకాపల్లిలో ధర్నా నిర్వహిస్తున్న మధ్యాహ్న కార్మికులు

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శశి విశాఖపట్నం (డే & రెసిడెన్షియల్) సంగివలస

✆ 97059 25599, 97056 35599

మొదటి ప్రయత్నంలోనే NEET-2023లో 450 పైన మార్కులు | JEE MAIN-2023లో 90 PERCENTILE పైన సాధించిన విద్యార్థులు

100% ఫీజు రాయితీకై సంప్రదించండి

NEET-2023 TOPPERS

ALL INDIA OBC 71 RANK — 697/720

B RAVEENDRA A.No.230411178124

ALL INDIA OPEN CATEGORY 351 RANK

కోచింగ్ తీసుకున్న 100 మంది విద్యార్థులతో సాధించగల MBBS సీట్లు 41+ SEATS

Above 690 Marks: 3 | Above 675 Marks: 5
Above 600 Marks: 8 | Above 575 Marks: 14
Above 525 Marks: 35 | Above 500 Marks: 40

JEE ADVANCED-2023 TOPPERS

ALL INDIA PH 11 RANK — S RAMA HARSHINI H.T.NO.235014006 CLASS ROOM STUDENT FROM XI - XII

ALL INDIA OBC 118 RANK — R SAI NARAYANA H.T.NO.235013123 CLASS ROOM STUDENT FROM VIII - XII — ALL INDIA OPEN CATEGORY 731 RANK

ALL INDIA OBC 152 RANK — K ABHIRAM H.T.NO. 235013122 CLASS ROOM STUDENT FROM VIII - XII — ALL INDIA OPEN CATEGORY 888 RANK

ALL INDIA EWS 235 RANK — V S S GUNWANTH H.T.NO.235014503 CLASS ROOM STUDENT FROM VIII - XII

మొదటి పేజీ తరువాయి..

విశాఖ గోడు పట్టేనా !

ఇంకా అనేక సంస్థల కోసం స్పేస్ ఖాళీగానే ఉంది. నడుస్తోన్న ఐటి సంస్థలకు ఇన్సెంటివ్ సమస్య కూడా ఈ ప్రభుత్వంలో పరిష్కారానికి నోచుకోకపోవడంతో కొత్త కంపెనీలు రావడం లేదు. విశాఖలో గతంతో పోల్చితే ట్రాఫిక్ సమస్యలు తీవ్రమయ్యాయి. ఒక్క ఎన్ఎడి ఫ్లై ఓవర్ మినహా చెప్పుకోదగ్గ ఎఫ్ఒబిలు లేవు. హనుమంతవాక జంక్షన్‌లో రూ.40 కోట్లతో ఫ్లై ఓవర్ నిర్మించి ఏళ్ల తరబడి ఉన్న రద్దీ సమస్యను నివారిస్తున్నట్లు గతంలో జగన్ హామీ ఇచ్చి వెళ్లారు. ఇది కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది.

పలు కార్యక్రమాల్లో నేడు సిఎం బిజీ

మంగళవారం విశాఖలో పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను ముఖ్యమంత్రి హోదాలో జగన్ చేయనున్నారు. ఉదయం 10.45 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టులో అడుగుపెడతారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో దిగువ కార్యక్రమాలన్నిటికీ హాజరవుతారు. మధ్యాహ్నం 1.45 గంటల వరకూ విశాఖలో ఉంటారు. కైలాసపురంలో వైజాగ్ పోర్టుకు చెందిన 17 ఎకరాల భూముల్లో అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ సంస్థ రహేజా ఏర్పాటు చేస్తున్న 'ఇనార్బిట్' మాల్‌కు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. అలాగే జివిఎంసికి సంబంధించిన సుమారు రూ.138 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. ఎయులో అభివృద్ధి చేసిన పనులనూ ఆరంభిస్తారు. మొత్తంగా సుమారు రూ.వెయ్యి కోట్ల విలువైన అభివృద్ధి పనులు సిఎం చేతుల మీదుగా మొదలవుతాయి.

సమస్యలను పరిష్కరించాల్సిందే..

మోపుతున్న భారాన్ని ఖండించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి.మంగశ్రీ, రాము, భవాని, అప్పలనర్సమ్మ, వెంకటలక్ష్మి, సావిత్రి, రాజు, రాంభాయి, రవణమ్మ, గౌరి, ఈశ్వరమ్మ, శ్రీను, సూరిబాబు, రాములమ్మ, కళాచందన, వరలక్ష్మి, సిఐటియు నాయకులు పి.మణి, ఆర్‌కెఎస్‌వి.కుమార్ పాల్గొన్నారు.

అనకాపల్లి : స్థానిక కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు భారీ ధర్నా చేపట్టారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పట్ల చాలా నిర్లక్ష్యంగా ఉందని, మూడు వేల రూపాయల వేతనంతో రోజంతా పనిచేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, సరుకులు కొని మెనూ వండలేని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని తెలిపారు. నూతన విద్యా విధానం వల్ల ప్రాథమిక పాఠశాలలను విలీనం చేశారని, దీని వల్ల ఇప్పటివరకు పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఉపాధి కోల్పోయారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలందరికీ బటన్ నొక్కి డబ్బులు వేస్తున్నారని, అలాగే మధ్యాహ్న భోజనం పథకం కోసం పనిచేస్తున్న కార్మికులకు కూడా ఒక బటన్ నొక్కి వేతనాలు పెంచాలని కోరారు.గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు రుత్తల శంకరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు ప్రసన్న, శ్రీదేవి, ఉమా, షేక్ బేబీ తదితరులు పాల్గొన్నారు.

నేడు రూ.వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

మంత్రి అమర్‌నాథ్ వెల్లడి - సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో : రూ.వెయ్యి కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంగళవారం సిఎం జగన్మోహన్ రెడ్డి విశాఖ వేదికగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. సిఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లును ఆయన సోమవారం పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సుమారు రూ.600 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో కైలాసపురంలో నిర్మించనున్న ఇనార్బిట్ మాల్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. అదేవిధంగా జివిఎంసికి సంబంధించి సుమారు రూ.138 కోట్ల వ్యయంతో చేపట్టనున్న మూడు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారన్నారు. అదేవిధంగా సిరిపురం వద్దనున్న ఫార్మా ఇంక్యుబేషన్, బయో మానిటరింగ్ హబ్‌తో పాటు మరో నాలుగు ప్రాజెక్టలను ప్రారంభిస్తారన్నారు. ఎయులో దాదాపు 18 నూతన అభివృద్ధి ప్రాజెక్టులను ఆరంభిస్తారని తెలిపారు.

2న మున్సిపల్ కార్మికుల టోకెన్ సమ్మె

ప్రజాశక్తి - కలెక్టరేట్ : అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని, జివిఎంసి అధికారులతో జరిగిన ఒప్పందం ప్రకారం పబ్లిక్ హెల్త్‌లో డ్రైవర్లు, వెటర్నరీ, మలేరియా, యుజిడి కార్మికులకు హెల్త్ అలవెన్సు ఇవ్వాలని, ఇంజినీరింగ్ కార్మికులకు సెమీ స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ ఈ నెల 2న ఒకరోజు టోకెన్ సమ్మె, మహా ధర్నా చేయాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నిర్ణయించింది.

సోమవారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి, అధ్యక్షులు టి.నూకరాజు, ప్రధాన కార్యదర్శి యు.రాజు ఆ వివరాలు వెల్లడించారు. సమస్యల పరిష్కారంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు తెలిపారు. కొన్ని డిమాండ్లను జూన్ ఆఖరి నాటికి, మరికొన్ని డిమాండ్లును జూలై నాటికి, మిగిలిన డిమాండ్లును ఆగస్టు 31 నాటికి నెరవేరుస్తామని రాత పూర్వకంగా ఇచ్చి ఇంత వరకూ ఆ దిశగా పని ప్రారంభించలేదన్నారు. ఈ క్రమంలోనే తాము ఆందోళనకు దిగుతున్నట్టు చెప్పారు. సమస్యలపై తాత్సారం చేసినట్లయితే భవిష్యత్తులో నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. సమావేశంలో యూనియన్ నాయకులు జెఆర్.నాయుడు, గొలగాని అప్పారావు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

వైద్య విద్యను పేదలకు దూరం చేస్తారా ?

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్‌జె.నాయుడు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వైద్య విద్యను పేదలకు దూరం చేయడం దారుణమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్‌జె.నాయుడు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ సీట్ల ఫీజులు ఖరారు చేస్తూ తీసుకువచ్చిన జిఒ 108, 107లు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ పేద వైద్య విద్యార్థుల పాలిట శాపంగా మారాయని, మెడిసిన్ సీట్లును మూడు కేటగిరీలవారీగా విభజించి లక్షల్లో ఫీజులు నిర్ణయించారని పేర్కొంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. జిఒ కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వైద్య విద్యను పేదలకు అందకుండా దూరం చేసే కుట్ర సాగిస్తోందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోలేని విధానాలను అవలంబిస్తోందని తెలిపారు. ఫీజుల పెంపుతో పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించలేరన్నారు. నూతన మెడికల్ కాలేజీలను పూర్తిగా ప్రైవేటు వారికి అప్పజెప్పే పద్ధతులను విరమించాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు హర్షిత్, తులసి, దివాకర్, ప్రజారోగ్య వేదిక నాయకులు కె.సంతోష్, చంద్రమౌళి పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు 45 శాతం పిఆర్‌సి ఇవ్వాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విద్యుత్ ఉద్యోగులకు 45 శాతం పిఆర్‌సి ఇవ్వాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల స్ట్రగుల్ కమిటీ జెఎసి డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందనలో జెఎసి నాయకులు జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్‌కు ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. జెఎల్‌ఎంజిఆర్-2 ఎనర్జీ అసిస్టెంట్‌ల ప్రొబిషన్ డిక్లరేషన్, చనిపోయిన వారి కుటుంబాలలోని ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించి, వారికి ఎపిఎస్‌ఇబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, విద్యుత్ ఉద్యోగులను ఇపిఎఫ్ నుంచి జిపిఎఫ్‌గా మార్పు చేసి అందరికీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని వినతిపత్రంలో కోరారు.

బిఎస్ఎన్ఎల్‌లో పెన్షన్ రివిజన్ చేయాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : బిఎస్ఎన్ఎల్‌లో తక్షణం పెన్షన్ రివిజన్ చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం డాబాగార్డెన్స్‌లోని బిఎస్ఎన్ఎల్ జిఎం కార్యాలయం ఎదుట బిఎస్ఎన్ఎల్, ఎంటిఎన్ఎల్ పెన్షనర్ల అసోసియేషన్ల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎన్‌పిడబ్ల్యూఎ జిల్లా కార్యదర్శి ఎస్ఎస్ వరప్రసాద్, ఎఐబిడిపిఎ జిల్లా కార్యదర్శి కె.రామాంజనేయులు మాట్లాడారు.

IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
O.S.790/2015

Between:
Vanka Gurumurthy & others ...Plaintiffs
And:
Bhaskarabhatla Surya Kumari & others ...Defendants

SUMMONS

To, **Defendant No.14:**
Poosarla Padmavathi,
D/o.Late Nudurupati Jagannadha Rao
Hindu, aged 34 years,
R/at D.No.13-32-23,
Near Old Post Office,
Bheemunipatnam ,
Visakhapatnam District.

Please take notice that you are the Legal heir of the deceased Nudurupati Jagannadha Rao and added as 14th defendant in the above suit and the plaintiff filed the above suit for declaration and for recovery of possession of the suit schedule property by the plaintiff and the same stands posted to **14-08-2023** for your notice and appearance. So, you are hereby informed to appear before this Hon'ble Court on **14-08-2023** at **10:30 A.M** either in person or through an Advocate failing which ex-parte order passed against you and also the matter will be decided ex-parte.

(By Order of the Hon'ble Court)
N. JANARDHANA RAO,
Advocate
Bheemunipatnam

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం:94/2023, ఓ.యస్.నెం:17/2007

బిట్వీన్
తేటకాయల లక్ష్మణరావు ...పిటీషనర్
మరియు
బొండాద రాజాజీ (డైడ్) మరియు ఇతరులు
To, ...రెస్పాండెంట్స్

2వ రెస్పాండెంట్:
గోపు శ్రీనివాస మోహనరావు, S/o. శ్రీనివాసరావు, హిందు, వయస్సు 82 సంవత్సరాలు, రిటైర్డ్ హెడ్ మాస్టారు, నక్కపల్లి, నక్కపల్లి మండలం, విశాఖ జిల్లా, ప్రస్తుతం అనకాపల్లి జిల్లా.

3వ రెస్పాండెంట్:
తేటకాయల రామారావు, S/o. సోమయ్య, హిందు, వయస్సు 55 సంవత్సరాలు, వ్యాపారం, కేరాఫ్ సాయిగణేష్ ట్రావెల్స్, నీలమ్మ వేపచెట్టు ఎదురుగా, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా.

ప్రకటన

పై నెంబరు పిటీషనులో మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ అవి తీసుకొనక నిరాకరించినందున పై కోర్టువారు మీహాజరు నిమిత్తం **తేది. 22-08-2023**న వాయిదా వేసినారు. కావున మీరు సదరు వాయిదా రోజున ప్రత్యక్షంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట **ఉ॥ గం॥ 10.30ని॥** లకు హాజరై మీకేమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మాణించెదరు. **వాయిదా తేది. 22-08-2023**

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

SALUGU KRISHNA SEKHAR, Advocate
Tuni, Kakinada District.
Cell: 98483 54568

మహారాజశ్రీ అనకాపల్లి 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 137 / 2021

బిట్వీన్:
పొలమరశెట్టి ఈశ్వరమ్మ ... వాది
అండ్:
మళ్ల నాగమణి వగైరాలు. . . ప్రతివాదులు

సమను

టు:
3వ ప్రతివాది:
కాంద్రేగుల చందు, తండ్రి వాదికి తెలియదు
హిందూ, వయసు 42 సం॥లు,
టీచర్స్‌కోలనీ, నాగులాపల్లి విలేజ్,
మునగపాక మండలం, అనకాపల్లి జిల్లా.

పై నెంబరు దావాలో కోర్టులో వారు పంపిన సమన్లు మీరు అందుకోనందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం **10-8-2023 తేదీకి** వాయిదా వేసి యున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని మీ తరుపున లాయరుగారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై దావా తీర్మానించబడును.

జె.ఆనంద్
అడ్వకేట్, అనకాపల్లి.

మహారాజశ్రీ అనకాపల్లి 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 54/2021 in O.S.No. 137 / 2021

బిట్వీన్:
పొలమరశెట్టి ఈశ్వరమ్మ
... పిటీషినర్ / ఫెయింటిఫ్
అండ్:
మళ్ల నాగమణి వగైరాలు
... రెస్పాండెంట్స్ / డిఫిండెంట్స్

నోటీసు

టు:
3వ రెస్పాండెంట్ / డిఫెండెంట్:
కాంద్రేగుల చందు, తండ్రి పిటీషినర్‌కి తెలియదు, హిందూ, వయసు 42 సం॥లు,
టీచర్స్‌కోలనీ, నాగులాపల్లి విలేజ్,
మునగపాక మండలం, అనకాపల్లి జిల్లా.

పై పిటీషన్‌లో కోర్టు వారు పంపిన నోటీసులు మీరు అందుకోనందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం **10-8-2023 తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేక మీ తరుపు లాయరుగారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై పిటీషన్ తీర్మానించబడును.

జె.ఆనంద్
అడ్వకేట్, అనకాపల్లి.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 481/2022, I.A. 482/2022, I.A. 483/2022 in O.S. 234/2016

బిట్వీన్: నుదురుపాటి అప్పలనరసింహం
... పిటీషినర్ / ఫెయింటిఫ్
అండ్: పడాల లక్ష్మి (డైడ్) **& 4 Others**
... రెస్పాండెంట్స్ / డిఫిండెంట్స్

2,3,4,5 రెస్పాండెంట్స్‌కు నోటీస్

టు:
2. పడాల అప్పారావు,
తండ్రి లేటు పెద వెంకటరమణ, హిందూ,
డో.నెం. 6-14-20, భవానివీధి,
చాకలిపేట, ఉడ్‌పేట, అనకాపల్లి.
3. పడాల వి.వి.ఎస్.ప్రసాద్
తండ్రి అప్పారావు - డిటో -
4. పడాల గిరి, తండ్రి అప్పారావు - డిటో -
5. పడాల నాగశ్రీవాణి,
D/o. అప్పారావు - డిటో -

పై పిటీషన్‌లో కోర్టు వారు పంపిన నోటీసులు మీరు అందుకోనందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **14-8-2023 తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేక మీ తరుపు లాయరుగారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై పిటీషన్ తీర్మానించబడును.

బి.ఎల్.రామ్మోహనరావుగుప్త
అడ్వకేట్, అనకాపల్లి.

నర్సీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
O.S.No. 104 / 2021

కన్నూరు అప్పలనాయుడు వగైరాలు
.. . వాదులు
మరియు:
బూరగడ్డ రమేష్‌నాయుడు మరియొకరు
. . . ప్రతివాదులు

టు:
2వ ప్రతివాది: కె.సంజీవకుమార్,
తండ్రి రామారావు, దినేష్‌లాబ్,
మెయిన్‌రోడ్డు, నర్సీపట్నం - 531116.

నోటీసు

పై నెంబరు దావాలో మీ appeance నిమిత్తము **తే:21-08-2023దికి** పై కోర్టు వారు వాయిదా వేసియున్నారు. సదరు తేదీన **ఉదయము 10 గంటల 30 నిమిషాలకు** పై కోర్టులో స్వయంగా గానీ, లాయరు ద్వారా గానీ కోర్టునకు హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్నయెడల కోర్టు వారికి తెలియపరచుకొనవలెను. లేనిచో మిమ్ములను పిలిచి ఎక్స్‌పార్టీ చేసి మీపరోక్షమందు పై నెంబరు దావా తీర్మానించబడును.

(By Order of the Court)
POKKUNURI NARASIMHAM
Advocate
Panel Advocate for SBI
Behind Old Municipal Office
Narsipatnam, Anakapalle Dist.
Narsipatnam, Cell : 9440857567
Dt. 30-7-2023

నర్సీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
O.S.No. 296 / 2022

లోకవరపు వెంకటరమణ . . . వాది
మరియు:
గూనూరు వరహాలబాబు . . . ప్రతివాది

టు:
ప్రతివాది: గూనూరు వరహాలబాబు,
తండ్రి తాతబ్బాయి,
యర్రంపాడు
రాజవొమ్మంగి మండం.

నోటీసు

పై నెంబరు దావాలో మీ appeance నిమిత్తము **తే:22-08-2023దికి** పై కోర్టు వారు వాయిదా వేసియున్నారు. సదరు తేదీన **ఉదయము 10 గంటల 30 నిమిషాలకు** పై కోర్టులో స్వయంగా గానీ, లాయరు ద్వారా గానీ కోర్టునకు హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్నయెడల కోర్టు వారికి తెలియపరచుకొనవలెను. లేనిచో మిమ్ములను పిలిచి ఎక్స్‌పార్టీ చేసి మీపరోక్షమందు పై నెంబరు దావా తీర్మానించబడును.

(By Order of the Court)
POKKUNURI NARASIMHAM
వాది తరపు అడ్వకేట్
Panel Advocate for SBI
Behind Old Municipal Office
Narsipatnam, Anakapalle Dist.
Narsipatnam, Cell : 9440857567
Dt. 30-7-2023

IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
O.S. No. 244 OF 2017

Between:
Smt. Sanapala Venkata Sailaja ...Plaintiff
And:
Sri Sanapala Ananda Rao and Seven Others ...Defendants
To,
Smt. Pujari Ramanamma,
D/o. Late Ananda Rao, Hindu,
aged 47 years, Residing at
D.No. 39-19-111/4,
Madhavadhara,
Visakhapatnam - 530 007

PAPER PUBLICATION

Please take notice that the above numbered Suit has been filed against Sri Sanapala Ananda Rao and Seven others and you are the eighth Defendant therein. As you are evading to take Notice sent to you through the Honourable Court, the Honourable Court was pleased to order notice to you in this daily.

You are hereby directed to appear in person or through a duly instructed advocate of your choice on **16-08-2023 at 10-30 AM** in the above named Court, failing which the matter will be proceeded in your absence without any further notice to you.

M/s. LANKA VENKATESWARLU & CO.,
LANKA VENKATA LAKSHMI
Advocates
17, Rajendra Nagar,
Visakhapatnam- 530 016

60 మీటర్ల రోడ్డు విస్తరణపై నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-సింహాచలం: జివిఎంసి 98వ వార్డు పరిధి సింహాచలం తొలి పావంచా నుంచి అడవివరం వరకు బిఆర్‌టిఎస్ రోడ్డును 60 మీటర్లకు విస్తరిస్తే తీవ్రంగా నష్టపోతామంటూ 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, టిడి.కృష్ణంరాజు, సిపిఎం నాయకులు పనివాడ వెంకటరావు ఆధ్వర్యాన బాధితులు సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. అభ్యంతరాలుంటే తెలియజేయవచ్చు అంటూ ఈనాడు దినపత్రికలో విడుదలచేసిన ప్రకటనను వ్యతిరేకించారు. తొలిపావంచా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మాస్టర్ ప్లాన్ 2041 ముసాయిదాపై అభ్యంతరాలు కోవిడ్ సమయంలో కోరడం వల్ల బాధితులకు తెలియలేదన్నారు. ప్రస్తుతం మొదటి దశలో 30 మీటర్లు విస్తరణ, తర్వాత మరో 30 మీటర్లు వరకు ఏ విధమైన నిర్మాణాలూ చేపట్టడానికి వీల్లేదని పేర్కొనడం తగదన్నారు. 60 మీటర్ల మేర విడిచిపెడితే సాధారణ ప్రజలు ఉండడానికి నివాసం లేకుండా పోతుందన్నారు.

సింహాచలం తొలిపావంచా సమీపంలో రాస్తారోకో చేస్తున్న గంగారావు, బాధితులు

రోడ్డు విస్తరణను 30 మీటర్లకు తగ్గించాలని, 30 మీటర్ల అనంతరం ఇళ్ల నిర్మాణాలు చేపట్టుకునేందుకు జివిఎంసి ప్లాన్ మంజూరు చేయాలని, నష్టపరిహారంగా 1:5 టిడిఆర్ ఇవ్వాలని, 150 గజాల ఇంటి స్థలానికి ఇవ్వాలని, స్ట్రక్చర్‌కు ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని, వృక్షాలకు కూడా పరిహారం ఇవ్వాలని, బిఆర్‌టిఎస్ నిర్వాసితుల ఇళ్ల నిర్మాణాలకు సింహాచల దేవస్థానం ఎలాంటి ఆటంకాలు కల్పించకుండా రాతపూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గోపాలపట్నం జోన్ కార్యదర్శి బలివాడ వెంకటరావు, బాధితులు సి.హెచ్.సత్యనారాయణ, లంక అప్పలరాజు, ఆళ్ల నాగమణి, పిల్లి సుకన్య, ముద్దాడ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మూలకుద్దు సర్పంచ్ మృతి

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని మూలకుద్దు పంచాయతీ సర్పంచ్ కొల్లి పార్వతి (63) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. శనివారం రాత్రి నీరసంగా ఉందని సంగివలసలోని అనిల్ నీరుకొండ ఆసుపత్రికి కుటుంబీకులు తీసుకెళ్ళారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆమె మృతి చెందారు. ఆమె భౌతికకాయాన్ని ఎంపిపి దంతులూరి వాసురాజు, వైసిపి ఇన్‌ఛార్జి ముత్తంశెట్టి మహేష్, జెడ్‌పిటిసి సభ్యులు గాడు వెంకటప్పడు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పార్టీ మండల అధ్యక్షులు గాడు శ్రీను సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

స్పందనకు 11 అర్జీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ పరిధి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో పలు సమస్యలపై 11 వినతులను జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాముకు పలువురు అందజేశారు. పట్టణ ప్రణాళిక విభాగం, రెవెన్యూ విభాగాలకు సంబంధించి చెరొక 2, ఇంజినీరింగ్ విభాగం-6, యుసిడి విభాగానికి సంబంధించి ఒక వినతి అందాయి.

రాజ్యాంగ హక్కులపై అవగాహన

ప్రజాశక్తి -భీమునిపట్నం : భారత రాజ్యాంగం కల్పించిన హక్కులపై స్థానిక పోలీసులు సోమవారం రెల్లివీధి సామాజిక భవనం వద్ద అవగాహన కల్పించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ఎలా సద్వినియోగ పరుచుకోవాలి? వాటి ప్రాధాన్యతలను సిఐ డి.రమేష్ వివరించారు. దుర్వినియోగానికి పాల్పడితే చట్ట ప్రకారం ఎలాంటి చర్యలకు బాధ్యులు అవుతారో కూడా తెలిపారు. ఎస్ఐ హరీష్ పాల్గొన్నారు.

విద్యా వాలంటీర్లకు గౌరవ వేతనం

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం చిప్పాడ దివీస్ సహకారంతో నియమితులైన 18 మంది విద్యా వాలంటీర్లకు సోమవారం సంస్థ జిఎం వైఎస్.కోటేశ్వరరావు ద్వారా గౌరవ వేతనం చెక్కులను అందజేశారు. 18 మంది విద్యా వాలంటీర్లకు నెలకు చెల్లించాల్సిన రూ.1.20 లక్షలు చొప్పున 10 నెలలకు రూ.12 లక్షలను అందజేశారు. సంస్థ పరిపాలనా విభాగం వద్ద జరిగిన కార్యక్రమంలో చిప్పాడ, అన్నవరం, మూలకుద్దు, తూడెం ప్రభుత్వ పాఠశాలల విద్యా వాలంటీర్లు, సిఎస్ఆర్ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గీతంలో వైద్యకళాశాల పట్టభద్రుల దినోత్సవం

ప్రజాశక్తి -మధురవాడ : గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రిసెర్చ్ (జిమ్సర్) వైద్యకళాశాల 2017-18 బ్యాచ్ ఎమ్‌బిబిఎస్ విద్యార్థుల పట్టభద్రుల దినోత్సవాన్ని సోమవారం వైద్యకళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు వైద్య డిగ్రీలను అందుకున్నారు. ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు ప్రొఫెసర్ సంజయ్ జోద్దే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. యువ వైద్యులు నిరంతర పరిశోధకులుగా, సమాజ పరిస్థితులను అర్థంచేసుకుంటూ ప్రజారోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు.

గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ దేశంలోని వైద్య కళాశాలలో వైద్య పరిశోధనలు శాతం పెరగాల్సి ఉందన్నారు. ముఖ్యంగా కోవిడ్-19 అనుభవాలతో భవిష్యత్తులో ఎదురయ్యే కరోనా తరహా మహమ్మారులను సమర్థంగా ఎదుర్కోవాలన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవటం మాట్లాడుతూ, గీతంలో నూతన ఔషధాల అన్వేషణపై వివిధ విభాగాల కలయికతో జరుగుతున్న పరిశోధనల ప్రగతిని వివరించారు. గీతం మెడికల్ సైన్సెస్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, డీన్ డాక్టర్ ఎస్.పి.రావు మాట్లాడుతూ వైద్య విద్యలో వస్తున్న మార్పులను వివరిస్తూ యువ వైద్యులు నిరంతర విద్య ద్వారా తమ నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. జిమ్ సర్ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.జ్యోతిపద్మజ వార్షిక నివేదికను సమర్పించారు. కార్యక్రమంలో గీతం పాలక మండలి సభ్యుడు తపోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి డాక్టర్ సి.లోకేష్‌కు గీతం ప్రెసిడెంట్ బంగారు పతకాన్ని అందించారు. పలువురు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు.

ఆల్ ఇండియా కరాటే పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి - ఆనందపురం, పిఎం.పాలెం : హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఆల్ ఇండియా హైదరాబాద్ కరాటే ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో వింగ్ షూటోన్ కరాటే అకాడమీ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఆనందపురం గ్రామానికి చెందిన కుప్ప రేవంత్‌కుమార్ ఆరు సంవత్సరాల ఖాతా విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించాడు. ఐదేళ్ల విభాగంలో సాత్విక్ గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, 11 సంవత్సరాల విభాగంలో పిఎం.పాలేనికి చెందిన ప్రణీత్ రెండు సిల్వర్ మెడల్స్, ఏడేళ్ల విభాగంలో రూసెల్ బ్రాంజ్ మెడల్ సాధించారు. 12 రాష్ట్రాల నుంచి పాల్గొన్న ఈ ఛాంపియన్‌షిప్‌లో వింగ్ షూట్ ఖాన్ కరాటే అకాడమీ క్రీడాకారులు మంచి ప్రదర్శన కనబరచడం ఆనందకరమైన విషయమని కోచ్ టి.సాయికుమార్ పేర్కొన్నారు. క్రీడాకారులకు, కోచ్ సాయికుమార్‌కు విఎస్‌కెవిఎ అకాడమీ విశాఖ డిస్ట్రిక్ట్ ఛైర్మన్ పోతిన ప్రసాద్ అభినందనలు తెలిపారు. తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.

'జనంతో జనసేన'

ప్రజాశక్తి-యంత్రాంగం

భీమునిపట్నం : జనంతో జనసేన పేరిట ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం సాయంత్రం భీమిలిలో పాదయాత్ర నిర్వహించారు. భీమిలి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నుంచి గంటస్తంభం వరకు పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్ మాట్లాడుతూ, చారిత్రక ప్రాంతంగా గుర్తింపు ఉన్న భీమిలిలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజక వర్గ బూత్ కన్వీనర్ ఇఎన్ఎస్.చంద్రరావు, బివి.కృష్ణయ్య, ఎన్ఎన్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం : జనంతో జనసేన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ చేస్తున్నట్లు భీమిలి నియోజకవర్గం జనసేన ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్ తెలిపారు. ఆనందపురం కూడలిలోని పార్టీ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలు తెలుసుకొని పరిష్కార దిశగా జనసేన పనిచేస్తుందని చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధరలు, రుషికొండ, ఎర్రమట్టి దిబ్బలు అక్రమ తవ్వకాలు, పాండ్రంగి వంతెన, అనంత పద్మనాభ స్వామి ఆలయ అభివృద్ధి తదితరాలపై ప్రణాళికలు రచించి పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా నియోజవర్గ స్థాయి బూత్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. నియోజవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులుగా కృష్ణయ్య, బూత్ కమిటీ కార్యదర్శిగా చంద్రరావు, సభ్యులుగా బొద్దాపు గోవింద్, కోరుకొండ మూర్తి, దుక్క వెంకటరావు, తాడివాడ శివకృష్ణ, షిణగం బంగారునాయుడు, గొలగాని గోవింద్, తమ్మిన అప్పలరాజు, కొయ్య నానిలకు నియామక పత్రాలు అందజేశారు

నేరాలు ఘోరాలు

యువకుడు దారుణహత్య

ప్రజాశక్తి - రాంబిల్లి : ప్రయివేటు కంపెనీలో పనిచేస్తూ, ఒకే ఇంట్లో ఉంటున్న వారే యువకుడిని హత్యచేసిన ఉదంతం సోమవారం రాంబిల్లి మండలం కొత్తపేట గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలివి. శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలం, పోలేరు గ్రామానికి చెందిన లోపింటి మాధవరావు (22) రాంబిల్లి నావ్ ఎల్అండ్‌టీలో ఒక ప్రయివేట్ కాంట్రాక్టర్ దగ్గర పని చేస్తున్నాడు. కొత్తపేట గ్రామంలో ఒక ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. హతుడు లోపింటి మాధవరావుతోపాటు మరో ఐదుగురు అదే ఇంట్లో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో మాధవరావు పీక కోసి దారుణ హత్య చేయడంతో విషయం తెలుసుకున్న యలమంచిలి సిఐగపూర్, రాంబిల్లి ఎస్ఐ దీనబంధు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. డాగ్ స్క్వాడ్ సాయంతో నిందితుడు ఒడిశాకు చెందిన గిరీష్ సాహూగా గుర్తించారు. అతనితోపాటు ఉంటుందన్న మరో నలుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. హత్యకు కారణాలు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని గొడిచెర్ల జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బైకిస్ట్ గాయపడ్డాడు. విజయనగరం జిల్లా రాజాంకు చెందిన ఎన్.నాగభూషణం రాజమండ్రి నుండి బైక్‌పై రాజాం వెళ్తున్నాడు. గొడిచెర్ల జంక్షన్ వద్ద బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న రాయి (కిలోమీటర్లు చూపించే రాయి)ని ఢీకొన్నాడు. రాయి బలంగా తగలడంతో కాలు విరిగి పోయింది. 108 వాహనంలో తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు విస్తరణలో ఇళ్ల తొలగింపు

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 11వ వార్డు పరిధి అంబేద్కర్ కూడలి నుంచి చినగదిలి సాయిబాబా గుడి వరకు రోడ్డు, కల్వర్టు విస్తరణలో భాగంగా రెండు వైపులా ఐదు ఇళ్లను తొలగించారు. ఇళ్ళు కోల్పోయిన బాధితులకు నిర్మాణ విలువ, పోయిన స్థలానికి నాలుగింతలు టిడిఆర్‌లు మంజూరుచేస్తున్నట్లు టౌన్‌ప్లానింగ్ అధికారులు తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - ఆరిలోవ : విమ్స్ ఆసుపత్రిలో గల విద్యుత్ సబ్ స్టేషన్ నిర్వహణ పనుల్లో భాగంగా మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఎఇ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. విశాలాక్షినగర్, రెవెన్యూ కాలనీ, నాటు కోళ్ళ రోడ్డు, షిర్డీ సాయి వెటర్నరీ కాలనీ, కో-ఆపరేటివ్ బ్యాంకు తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

యువగళం పాదయాత్రకు సంఘీభావం

ప్రజాశక్తి -మధురవాడ, సీతమ్మధార : అద్దంకి నియోజకవర్గంలో టిడిపి యువనేత లోకేష్ యువగళం పాదయాత్రలో జివిఎంసి 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, 26వ వార్డు కార్పొరేటర్ ముక్కా శ్రావణి, వార్డు టిడిపి ప్రెసిడెంట్ ముక్కా కిషోర్‌కుమార్, పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువగళం పాదయాత్ర యువతలో స్ఫూర్తి నింపడంతో పాటు వారి భవిష్యత్తుకు భరోసా ఇస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం విజయకేతనం ఎగురవేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ప్రజాశక్తి దినపత్రిక ఉద్యోగ అవకాశాలు

విశాఖపట్నం కేంద్రంలో మార్కెటింగ్ విభాగాల్లో పని చేయుటకు ఉద్యోగాలు ఉన్నాయి

ఆసక్తిగలవారు మా కార్యాలయానికి వచ్చి సంప్రదించగలరు.

1. గాజువాక డివిజన్ కో-ఆర్డినేటర్ (మార్కెటింగ్)
2. జాబ్‌వర్క్ ఎగ్జిక్యూటివ్ (ప్రింటింగ్ వర్క్)
3. హెల్పర్స్ (ప్రింటింగ్ సెక్షన్)

- మొదటి ఉద్యోగానికి ఇతర పత్రికలలో మార్కెటింగ్‌లో అనుభవం ఉండాలి. టీంని లీడ్ చేసే సామర్థ్యం ఉండాలి
- 2వ ఉద్యోగానికి ప్రింటింగ్ వర్క్ ఆర్డర్లు బుక్ చేసే అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
- 3వ ఉద్యోగానికి 10వ తరగతి/ఐ.టి.ఐ లేదా ప్రింటింగ్ సెక్షన్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : 9490099125, 9490099133

ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం : ప్లాట్ నెం.3, 'జె' బ్లాక్, ఇండస్ట్రియల్ పార్క్, వడ్లపూడి, ఆటోనగర్, విశాఖపట్నం-46

ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని వినతి

ప్రజాశక్తి-సీతమ్మధార : కబ్జాకు గురవుతున్న సుమారు రూ.కోటి విలువైన ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ 25వ వార్డు వైసిపి కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ సోమవారం స్పందనలో జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్, మేయర్ హరికుమారి, సిసిపి సునీతకు, నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజుకు వినతిపత్రాలు అందించారు. 25వ వార్డు పరిధి రేసపువానిపాలెం సర్వే నంబరు 13లో 50-82-8/3 ఇంటి నంబరు వద్ద సుమారు 100 గజాల స్థలాన్ని ఎన్.మల్లేశ్వర్, శంకర్ ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. గతంలో ఇదే స్థలాన్ని వారు కబ్జా చేసి రెండంతస్తుల నిర్మాణం చేపట్టడంపై ఫిర్యాదులు రావడంతో గత ఏడాది నవంబరు 30వ తేదీన అప్పటి సీతమ్మధార తహశీల్దార్ శ్యామ్‌ప్రసాద్ పరిశీలించి అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, ప్రభుత్వ స్థలమని బోర్డు కూడా ఏర్పాటుచేశారని వివరించారు. ఆ బోర్డును తొలగించి మళ్లీ నిర్మాణాలు చేపట్టారని తెలిపారు.

'పెట్టుబడుల హవా'

ప్రజాశక్తి-మాధవధార: ఆర్థిక రాజధాని కాబోతున్న విశాఖలో వైసిపి ప్రభుత్వ హయాంలో పెట్టుబడుల హవా ప్రారంభమైందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ సనపల రవీంద్ర భరత్ పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విశాఖకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొచ్చేలా భారీ తరహా పెట్టుబడులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి చేపట్టారన్నారు. సుమారు 136 కోట్లతో జివిఎంసి ప్రాజెక్టులు, రూ.865 కోట్లతో రహేజా గ్రూప్ ద్వారా ఇనార్బిట్ మాల్, 44 కోట్లతో బయోటెక్ ఫార్మా ఇంక్యుబేషన్ టెస్టింగ్ ల్యాబ్, పర్యాటక రంగంలోనూ సుమారు రూ.350 కోట్లతో ఒబరాయ్ వంటి దిగ్గజ సంస్థల స్టార్ హోటల్స్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలిపారు.

సిఎం పర్యటనను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి -కరాస: విశాఖలో మంగళవారం ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పశ్చిమనియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ కోరారు. జివిఎంసి 52వ వార్డు పరిధి మర్రిపాలెం ఉడా లే-అవుట్‌లోని పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు, వార్డు ఇన్‌ఛార్జులు, నాయకులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి వార్డు నుంచీ కార్యకర్తలు, నాయకులు విమానాశ్రయానికి వచ్చి జగన్మోహన్‌రెడ్డికి ఘనస్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పాల్గొన్నారు.

జిఒ 301ని పునరుద్ధరించాలి

ప్రజాశక్తి -గాజువాక : జిఒ 301ని పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు టి.శ్రీరామ్మూర్తి కోరారు. ప్రస్తుతం గాజువాక పరిధిలో 65, 65, 66, 67, 70 వార్డులలో నివాసం ఉంటున్న పట్టాదారులకు జిఒ 301 ప్రకారం పట్టాదారులకు రిజిస్ట్రేషన్ చేస్తున్నారని తెలిపారు. 7200 పట్టాదారులకు 500 మందికి నామమాత్రపు రిజిస్ట్రేషన్ అయ్యాయని పేర్కొన్నారు. చాలామంది రుసుము చెల్లించినప్పటికీ పట్టాలు అందలేదని, పరిశీలన జరిపి వెంటనే వారికి పట్టాలు అందజేయాలని కలెక్టర్‌ను కోరారు. 2014 జనవరి 1 నాటికి ఇళ్లు ఉన్నవారికి మాత్రమే వర్తింపజేస్తున్నారని, తర్వాత కట్టుకున్నవారికి కూడా ఆ జిఒ వర్తింపజేయాలని కోరారు.

ముగిసిన డెంగీ మాసోత్సవాలు

ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి, జిల్లా మలేరియా విభాగాల ఆధ్వర్యాన జులై 1వ తేదీన ప్రారంభమైన డెంగీ మాసోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ముగింపు సందర్భంగా 62వ వార్డు త్రినాధపురంలోని జివిఎంసి పాఠశాలలో విద్యార్థులకు డెంగీ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాపురం ఏరియా మలేరియా ఇన్‌స్పెక్టర్ డి.రవికుమార్ మాట్లాడుతూ, ఇంటిలోనూ, పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణికుమారి, ఎంటిఎస్ భవాని, హెల్త్ అసిస్టెంట్ రోమాల వేణుబాబు, సూపర్‌వైజర్ దుల్లా శ్రీనివాసరావు, హెల్త్ సెక్రటరీలు రమ్య, సత్యవతి పాల్గొన్నారు.

నేడు 'ఉపాధి'పై సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజాశక్తి -ఆనందపురం: ఉపాధి హామీ పథకం 2022- 23 పనుల్లో భాగంగా మంగళవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ లవరాజు తెలిపారు. 2022 -23 ఉపాధి హామీ పనులకు సంబంధించి ఇప్పటికే ఆయా గ్రామ సచివాలయాల్లో సామాజిక తనిఖీలు జరిగాయని, వాటిపై మండల స్థాయిలో ప్రజావేదిక నిర్వహిస్తున్నామని తెలిపారు.

భూములు బీడువారుతున్నాయి...

- కుటుంబీకులు పెరిగినా ఇళ్లు కట్టుకోలేం..
- భూముల్లో బోర్లకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వరు
- విజనగిరిపాలెం గ్రామస్తుల ఆవేదన

విజనగిరిపాలెం గ్రామం

ప్రజాశక్తి-సింహాచలం: పంచ గ్రామాల భూ సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో భూములు బీడువారుతున్నాయని 98వ వార్డు పరిధి విజనగిరిపాలెం గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ గ్రామంలో సుమారు 500 కుటుంబాలకు చెందిన 2000 మంది జనాభా నివసిస్తున్నారు. గ్రామస్తులు ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. గతంలో నేల బావులు, గ్రామంలో ఉన్న చెరువుల నీరు ఆధారంగా పంటలు పండించుకునేవారు. ప్రస్తుతం నేల బావుల్లో నీరు సరిగా ఊరడంలేదు. చెరువులు కూడా కుదించుకుపోతుండటంతో నీటి వనరులు తగ్గిపోయాయి. దీంతో బోర్లు వేసి పంటలు పండించుకుందామని కొందరు రైతులు ప్రయత్నం చేశారు. పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారం కాకపోవడంతో వ్యవసాయ భూముల్లో బోర్లు వేసినా విద్యుత్ శాఖ వారు కనెక్షన్ ఇవ్వడంలేదు. నేల బావుల్లో ఉన్న కొద్దిపాటి నీటితో అక్కడక్కడ కాయగూరల పంటలను మాత్రమే కొందరు పండిస్తున్నారు. గతంలో వంద శాతం వ్యవసాయంపైనే ఆధారపడిన రైతులు నేడు నీరు లేక ఆ పనులు మాని కూలికి వెళ్తున్నారు. దీంతో వ్యవసాయ భూములు బీడు వారుతున్నాయని గ్రామస్తులు ప్రజాశక్తి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామంలో కుటుంబాలు, జనాభా పెరుగుతున్నా ఇంటి నిర్మాణాలు చేయలేకపోవడంతో ఒకే ఇంటిలో నాలుగైదు జంటలు నివాసముండాల్సి వస్తోంది. చాలీచాలని గదులతో కుటుంబంలో కలతలు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మోటార్లకు విద్యుత్ ఇస్తే సస్యశ్యామలం

బోరుబావులకు విద్యుత్ కనెక్షన్లు ఇస్తే గ్రామం పచ్చని పొలాలతో సస్యశ్యామలమవుతుంది. విద్యుత్ మీటర్లు ఇవ్వకపోవడంతో వ్యవసాయ భూములు బీడువారుతున్నాయి. వ్యవసాయం చేసి ఉపాధి పొందే అవకాశం లేకుండా పోయింది. ఇల్లు కట్టాలంటే దేవస్థానం అధికారులు దాడులు చేస్తున్నారు. తమ సొంత స్థలాలపై దేవస్థాన అధికారులు పెత్తనం ఎక్కువైంది. ప్రజాప్రతినిధులు కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. సమస్య పరిష్కారంలో వారికి చిత్తశుద్ధి లేదు.

మజ్జి సూరిబాబు
విజనగిరిపాలెం

ప్రభుత్వాలు మారినా...

ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంత మంది అధికారులు వచ్చినా పంచ గ్రామాల భూ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. తాతలతండ్రుల నుంచి కూడా ఇక్కడే జీవిస్తున్నాం. కుటుంబ సభ్యుల సంఖ్య పెరుగుతోంది. ఒకే ఇంటిలో అందరమూ కలిసి ఉండాల్సి వస్తోంది. పక్కనే ఇంటి నిర్మాణం చేపడదామంటే దేవస్థానం అధికారులు వచ్చి కూలదోస్తున్నారు.

మజ్జి అప్పలనాయుడు
విజనగిరిపాలెం గ్రామస్తుడు

వసతులు కల్పించలేకపోతున్నాం

గ్రామం జనాభా పెరుగుతోంది. పిల్లల అవసరాలకు తగ్గ వసతులు కల్పించలేకపోతున్నాం. పిల్లల పెళ్లి అవసరాల నిమిత్తం స్థలాలు అమ్ముదామన్నా వీలుపడటం లేదు. అవస్థలు పడుతున్నాం.

బంటుపల్లి చిన్న
విజనగిరిపాలెం

అవసరానికి అమ్ముకోలేకపోతున్నాం

'అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని' అన్న సామెతలా మా బతుకులు తయారయ్యాయి. స్థలాలు, పొలాలు ఉన్న తమ పిల్లల అవసరాలకు అమ్ముకోలేకపోతున్నాం. పంచ గ్రామాల సమస్య పరిష్కారమైతే తోడ్పాటు లభిస్తుంది.

సువ్వాడ రామలక్ష్మి
విజనగిరిపాలెం

ధూమపానంతో ఊపిరితిత్తుల కేన్సర్

డాక్టర్ ఫణీంద్ర కుమార్
కిమ్స్ ఐకాన్

ప్రజాశక్తి -గాజువాక : ధూమపానం వల్ల ఊపిరితిత్తుల కేన్సర్ వస్తుందని షీలానగర్‌లోని కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ కన్సల్టెంట్ పల్మొనాలజిస్ట్ డాక్టర్ ఫణీంద్రకుమార్ తెలిపారు. ధూమపానం చేసేవారిలో చేయనివారి కంటే ఊపిరితిత్తుల కేన్సర్ వచ్చే ప్రమాదం 24-36 రెట్లు ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ధూమపానం చేసే వారి పక్కన ఉన్న వారు ఆ గాలి పీల్చడం ద్వారా కూడా కేన్సర్ సోకే ప్రమాదం పెరుగుతుందని వివరించారు. గాలి కాలుష్యం, గతంలో చేసిన రేడియేషన్ థెరపీ, వంట సమయంలో ఉత్పత్తయ్యే రాడన్‌గ్యాస్ పీల్చడం, ఆర్సెనిక్, క్రోమియం, నికెల్‌ఆస్బెస్టాస్‌ను పీల్చడం వల్ల ఈ కేన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని తెలిపారు.

ఈ కేన్సర్ సోకితే నిరంతర దగ్గు, దగ్గినప్పుడు రక్తం పడడం, శ్వాస ఆడకపోవుట, ఛాతీలో నొప్పి, బరువు తగ్గిపోవడం, ఎముకలు, తల నొప్పి, ఆకలి లేకపోవడం తదితర లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు.

ఊపిరితిత్తుల కేన్సర్ వచ్చే ప్రమాదం ఉన్నవారు సంవత్సరానికి ఒకసారి స్క్రీనింగ్, సిటి స్కాన్ చేయించుకోవాలని సూచించారు. ఊపిరితిత్తుల కేన్సర్ చికిత్స దాని దశపై ఆధారపడి ఉంటుందని, శస్త్రచికిత్స, కెమోథెరపీ, రేడియోథెరపీ విధానాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

ఓటరుగా నమోదు కావాలి

ప్రజాశక్తి -ములగాడ : 18 సంవత్సరాలు నిండిన వారు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని ములగాడ మండల తహశీల్దార్ డి.వీరభద్రరావు సూచించారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో సోమవారం ఓటరు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటింగ్ హెల్ప్ లైన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఓటర్‌గా నమోదు చేసుకొని, కార్డును పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పి.నీలకంఠరెడ్డి, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి, వై.అనసూయాదేవి, విద్యార్థినులు పాల్గొన్నారు.

అడ్డగోలుగా 'గంగవరం' కొనుగోలు

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి -గాజువాక : గంగవరం పోర్టును అదాని సంస్థ అడ్డగోలుగా కొనుగోలు చేసిందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు విమర్శించారు. అదాని గంగవరం పోర్టు యాజమాన్యం మొండివైఖరికి నిరసనగా నిర్వాసిత కార్మికులు చేపట్టిన నిరవధిక నిరసన దీక్షలు సోమవారం నాటికి 28వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ, గంగవరం పోర్టు నిర్మాణంలో అప్పటి ప్రభుత్వం అడ్డదారుల్లో స్టీల్‌ప్లాంట్ భూమిని లాక్కొని, మత్స్యకారులను ఖాళీ చేయించి నిర్మించారని తెలిపారు. పోర్టులో ప్రభుత్వ వాటా 10.4 శాతం ఉండగా దాన్ని కూడా అదానీకి కట్టబెట్టేశారని విమర్శించారు. ఇప్పుడు స్టీల్‌ప్లాంట్‌కు వచ్చిన రా మెటీరియల్‌ను అన్‌లోడింగ్ చేయకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అదాని గంగవరం పోర్టు కార్మికులు చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైనదని, విజయం సాధించేవరకు పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఇటు గంగవరం పోర్టు నిర్వాసితులు, అటు స్టీల్‌ప్లాంట్ కార్మికులు పోర్టును దిగ్బంధం చేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం కలగజేసుకొని వెంటనే పరిష్కరించాలని, లేకుంటే పోరాటం ఉధృతం అవుతుందని హెచ్చరించారు. ఈ పోరాటానికి సిఐటియు అండగా నిలుస్తుందన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, అయోధ్యరామ్, మంత్రి రాజశేఖర్, యు.రామస్వామి వైటి.దాసు హాజరై గంగవరం పోర్టు కార్మికుల పోరాటానికి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాసరావు, శ్రీనివాసరాజు, కొవిరి అప్పలరాజు, గంగవరం పోర్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి నొల్లి తాతారావు, వాసుపల్లి ఎల్లాజి, గంటిపల్లి అమ్మోరు, మాద అప్పారావు, కదిరి సత్యానందం, గంటిపల్లి లక్ష్మయ్య, నొల్లి స్వామి, కొవిరి అమ్మోరు తదితరులు పాల్గొన్నారు.

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు

మహిళలపై హింసను అరికట్టాలి

అనకాపల్లిలో ఐద్వా పోరుయాత్రకు స్వాగతిస్తున్న సిఐటియు

- మహిళా పోరుయాత్రలో ఐద్వానేతలు
- ఊరూరా ఘనస్వాగతం పలికిన ప్రజలు, ప్రజాసంఘాలు
- ఆకట్టుకున్న ప్రజానాట్యమండలి ప్రదర్శనలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం: మహిళలపై హింసను అరికట్టడానికి నిపుణులతో కమిటీ ఏర్పాటు చేయాలని, మహిళలు, చిన్నారుల రక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు బి ప్రభావతి డిమాండ్ చేశారు. ఐద్వా ఆధ్వర్యంలో మహిళల పోరుయాత్ర రాష్ట్రజాతా సోమవారం అచ్యుతాపురం చేరుకుంది. స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కాలేజీ గ్రౌండ్ వద్ద ఐద్వా జిల్లా అధ్యక్షులు మాణిక్యం అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రభావతి మాట్లాడుతూ, మహిళలపై వేధింపులు, అకృత్యాల కేసులను ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా త్వరితగతిన విచారించి, నిందితులకు కఠినమైన శిక్షలు తక్షణమే అమలు జరపాలని, పోర్న్ వెబ్‌సైట్లను నిషేదించాలని, ప్రభుత్వం మీడియా మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి, హింస, అశ్లీలత, అసమానతలను ప్రేరేపించే చలనచిత్రాలు, టీవీ సీరియల్స్, ఇంటర్నెట్ కార్యక్రమాలను నిషేధించాలని కోరారు. కాలేజీల్లో, పని ప్రదేశాల్లో వేధింపుల నిరోధక అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలని, మద్యం మత్తు పదార్థాలను నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు.

హింస నివారణకు వర్మ కమిషన్ సిఫార్సులను పటిష్టంగా అమలు చేయాలని, చేయి చేయి కలిపి హింసలేని సమాజం కోసం కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఐద్వా మహిళా పోరుయాత్రకు రథసారథులుగా ప్రభావతితోపాటు, విశాఖ జిల్లా కార్యదర్శి వై సత్యవతి, రాష్ట్ర సహాయ

అనకాపల్లిలో ప్రజా నాట్యమండలి ప్రదర్శన

కార్యదర్శి రమణి, ఉపాధ్యక్షులు పూర్ణ వ్యవహరించారు. కార్యక్రమంలోఅచ్చుతాపురం సిఐటియు నాయకులు కే సోమనాయుడు, ఆర్ రాము, ఆర్ లక్ష్మి పాల్గొన్నారు

మహిళల స్వతంత్రను రక్షించండి

అనకాపల్లి : మహిళలపై హింసను అరికట్టి, స్త్రీ స్వతంత్రాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో చేపట్టిన మహిళల పోరుయాత్ర జాతకు ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి విజయవంతం చేయాలని ఐద్వా రాష్ట్ర నాయకులు బి.పద్మ పిలుపునిచ్చారు. పోరుయాత్ర జాతా సోమవారం అనకాపల్లి జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా ఘన స్వాగతం లభించింది. ఐద్వా, సిఐటియు, యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, శ్రామిక మహిళలు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. యాత్రకు నాయకత్వం వహిస్తున్న మహిళలకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, అధ్యక్షులు ఆర్.శంకరరావు, శ్రామిక మహిళా నేతలు తువాళ్ళు వేసి మద్దతును తెలిపారు.

ఈ సందర్భంగా అనకాపల్లి కార్మిక, కర్షక దొడ్డి రామునాయుడు భవన్, కూరగాయల మార్కెట్ వద్ద జరిగిన సభల్లో ఐద్వా రాష్ట్ర నాయకులు బి.పద్మ, రమణి మాట్లాడుతూ మహిళలను నడిరోడ్డుపై నగ్నంగా ఊరేగించి, నడిరోడ్డుపైనే దాడులకు పాల్పడుతున్నా పాలకుల్లో మాత్రం చలనం రాకపోవడం విచారకరమన్నారు. స్త్రీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. స్త్రీ పురుష సమానత్వాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, మహిళలకు విద్య ఉపాధి అవకాశాలు మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఐద్వా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి.మాణిక్యం, డిడి.వరలక్ష్మి, ఆర్.లక్ష్మి, జి.సుభాషిణి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.శ్రీలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.లోకనాధం, ప్రముఖ న్యాయవాది కేత కుసుమ, సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఆర్ శంకరరావు, జి కోటేశ్వరరావు, పిఎన్వి పరమేశ్వరరావు, బి ఉమామహేశ్వరరావు, ఎ.బాలకృష్ణ, రైతు సంఘ నాయకులు జి.నాయనబాబు పాల్గొన్నారు.

సబ్బవరం : దేశంలోనూ, రాష్ట్రంలోనూ చిన్నారులు, మహిళలపై హింస రోజురోజుకూ పెరిగిపోతున్నా ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయనిఐద్వా

అచ్యుతాపురంలో మాట్లాడుతున్న ప్రభావతి

రాష్ట్ర అధ్యక్షులు బి. ప్రభావతి అన్నారు. సబ్బవరంలో మహిళల పోరుయాత్రకు ఘనస్వాగతం లభించింది.ఈ సందర్భంగా. ఐద్వా ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో మహిళా దాడులు, జరుగుతున్న సంఘటలపై గీతాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వై. సత్యవతి, ఉపాధ్యక్షులు పి. పూర్ణ, జాయింట్ సెక్రటరీ సిహెచ్ రమణి, మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉప్పాడ సత్యవతి, మొల్లేటి గౌరీశ్వరరావు, కె. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మునగపాక రూరల్: మహిళలపై హింసను అరికట్టాలని, మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలను నియంత్రించాలని డిమాండ్‌తో ఐద్వా ఆధ్వర్యాన మునగపాక చేరుకున్న మహిళా పోరుయాత్రకు మెయిన్ రోడ్‌లో విద్యార్థులు, మహిళలలు ఘనస్వాగతం పలిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగసభలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం పద్మ మాట్లాడుతూ దేశంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయనిఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు తీసుకోవలసిన చర్యలపై గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు.కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర నాయకులు సత్యవతి, ఈపూర్ణ, సిహెచ్ రమణి, మాణిక్యం, వరలక్ష్మి, సిఐటియు జిల్లా కోశాధికారి వి.వి శ్రీనివాసరావు, సిఐటియు మండల నాయకులు కర్రి అప్పారావు, ఎస్ బ్రహ్మాజీ పాల్గొన్నారు.

మునగపాకలో మాట్లాడుతున్న ఐద్వా నేత పద్మ

రైతాంగ సమస్యలపై ముఖ్యమంత్రికి లేఖ

ప్రజాశక్తి-అనకాపల్లి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంగళవారం ఉత్తరాంధ్ర పర్యటన నేపథ్యంలో రైతాంగ సమస్యలకు పరిష్కారం చూపాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ బాలకృష్ణ కోరారు.ఈ మేరకు ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాశారు. ముఖ్యమంత్రి ఉత్తరాంధ్ర పర్యటనకు స్వాగతం పలుకుతున్నామని, ఉత్తరాంధ్రలో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలని కోరారు. పాలకుల నిర్లక్ష్యంతో పాటు ప్రకృతి వైపరీత్యాల కారణంగానే ఉత్తరాంధ్ర వెనుకబడిపోయిందని, ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. ముఖ్యంగా సుజల స్రవంతి, విశాఖ రైల్వే జోన్, ఉత్తరాంధ్రకు ప్రత్యేక నిధుల సమస్యలకు పరిష్కారం కోసం గట్టి ప్రయత్నం చేయలేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 900 రోజుల నుండి కార్మికులు, నిర్వాసితులు, ప్రజల మద్దతుతో పోరాడుతున్నా కేంద్ర బిజెపి పాలకులను నిలవరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఆయా సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లాలోని చక్కెర కర్మాగారాలను తెరిపిస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని కోరారు.

గడపగడపలో సమస్యలపై స్పందన

వృద్ధురాలి సమస్యలు వింటున్న మంత్రి అమర్

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని మామిడిపాలెంలో సోమవారం మంత్రి అమర్నాథ్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అందజేశారు. సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కె..తారాలమ్మ అనే మహిళ తన గుండె అపరేషన్, ఇతర వైద్యానికి రూ.రెండు లక్షలు అవసరమౌతుందని వైద్యులు చెప్పారని, ఆదుకోవాలని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా చూస్తారని హామీ ఇచ్చారు గుడిసెలో నివాసముంటున్న 70 ఏళ్ల భోగాది మహాలక్ష్మికి వచ్చేనెల నుంచే పింఛను అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో కాలువలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఎంపిపి గొర్లి సూరిబాబు, ఇఒపిఆర్‌డి ధర్మారావు, వైసిపి మండల అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలపై 4న ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ఈ నెల 4న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ తెలిపారు. సోమవారం స్థానిక దొడ్డి రామునాయుడు కార్మిక కర్షక నిలయంలో మాట్లాడుతూ,గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, బకాయి జీతాలు చెల్లించాలని, యూనిఫామ్ సభ్యులు కొబ్బరినూనె తువ్వాళ్ల షఉ ఇవ్వాలని, కాంటాక్ట్ విధానం రద్దుచేసి నేరుగా ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పలివేల చిన్నారావు,ములకలాపల్లి అప్పలరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గనిశెట్టి తదితరులు

స్పందనకు వినతుల వెల్లువ

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ రవిసుభాష్

వికలాంగుని సమస్యపై ఆరా తీస్తున్న ఎస్‌పి మురళీకృష్ణ

ప్రజాశక్తి -అనకాపల్లి : స్పందన (జగనన్నకు చెబుదాం) కార్యక్రమానికి వచ్చే దరఖాస్తులు ఫిర్యాదు పరిష్కారంలో ప్రజలలో సంతృప్త స్థాయి మరింత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం, అసెంబ్లీ నియోజకవర్గ అభివద్ధి సమీక్షల్లో వచ్చిన అంశాలపై స్పష్టమైన సమాధానాలు ఇచ్చి వీలైనంత వేగంగా పరిష్కరించాలన్నారు. స్పందనకు 303 దరఖాస్తులు, వచ్చాయి. జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ్ రాజ్, డిఆర్ఓ పి. వెంకటరమణ, డ్వామా పిడి ఇ.సందీప్ స్వీకరించారు.

ఎస్‌పి స్పందనకు 43 ఫిర్యాదులు

అనకాపల్లి : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ఎస్‌పి కె.వి.మురళీకృష్ణ అధికారులకు సూచించారు. సోమవారం ఎస్‌పి కార్యాలయంలోనిర్వహించిన స్పందనకు 43 దరఖాస్తులు వచ్చాయి. సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పందన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి (పరిపాలన) బి.విజయభాస్కర్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్ఐ చక్రధర్ పాల్గొన్నారు.

'అమృత్ భారత్ స్టేషన్'గా అనకాపల్లి

మాస్టర్ ప్లాన్‌పై సూచనలు చేసిన కాండ్రేగుల

ప్రజాశక్తి- అనకాపల్లి : ప్రస్తుత అవసరాలు, ప్రయాణికుల ఆలోచనలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా 'అమత్ భారత్ స్టేషన్' పథకంలో అనకాపల్లి రైల్వే స్టేషన్‌ను అభివద్ధి చేయాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ రైల్వే శాఖకు విజ్ఞప్తి చేశారు. అన్ని వర్గాల వినియోగదారుల సూచనలు, సలహాలతో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను మాత్రమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే డిఆర్ఎంకు సోమవారం ట్విట్టర్, ఈ మెయిల్ ద్వారా వినతిపత్రాన్ని పంపారు. దీర్ఘకాలిక దష్టి, మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతర ప్రాతిపదికన ఆధునికీకరించే లక్ష్యంతో అనకాపల్లి రైల్వే శాఖ స్టేషన్‌ను 'అమత్ భారత్ స్టేషన్' పథకంలో కేంద్రం ఎంపిక చేయడం అభినందనీయమన్నారు, అనకాపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం ప్రజలు తమ సూచనలను ఆగస్టు 3లోగా Akp.bzascr@gmail.com ఈ-మెయిల్, #NaaStationAnakpalle_ABSS హ్యాష్‌ట్యాగ్‌ను జతచేయవచ్చని తెలిపారు.

వేతన బకాయి చెల్లించాలని ఆందోళన

ఆందోళన చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : తమకు రావాల్సిన వేతన బకాయి చెల్లించాలని కోరుతూ మండలంలో గల పలు గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు(గ్రీన్ అంబాసిడర్‌లు) సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పి.సాంబశివరావు మాట్లాడుతూ మండలంలోని 35 గ్రామపంచాయతీలలో 140 మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారన్నారు. పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లుకు కూడా నెలలు తరబడి బకాయిలు చెల్లించడం లేదన్నారు. పలు పంచాయతీలలో 23 నెలలకుపైగా వేతనాలు చెల్లించకపోతే వారి జీవనం ఎలా సాగుతుందని ప్రశ్నించారు. తక్షణమే వేతన బకాయి పూర్తిస్థాయిలో చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ ఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు. మండల పారిశుధ్య కార్మికుల సంఘం అధ్యక్షుడు నక్క రవికుమార్ పాల్గొన్నారు

సిఐటియు ఆధ్వర్యాన కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

విద్యుత్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి- అనకాపల్లి : విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ ఎపి విద్యుత్ కార్మిక సంఘాల పోరాట కమిటీ జెఎసి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. విద్యుత్ ఉద్యోగులకు 45 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి అమలు, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయడం, జెఎల్‌ఎం గ్రేడ్ 2 ఎనర్జీ అసిస్టెంట్లను ప్రొబిషన్ డిక్లరేషన్ చేసి పర్మినెంట్లు చేయడం, విద్యుత్ ఉద్యోగులకు ఇపిఎఫ్ నుండి జిపిఎఫ్‌గా మార్పు చేసి అందరికీ పాతపెన్షన్ సౌకర్యం కల్పించాలని, విద్యుత్ ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య పాలసీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జెఎసినాయకులు వేపాడ సత్యనారాయణ , రీజియన్ ప్రెసిడెంట్ ప్రేమ చంద్రశేఖర్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దార అప్పారావు, సంఘం నాయకులు ధనాజీ, పూడి సత్యనారాయణ, అచ్చం నాయుడు, బ్రహ్మాజీ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంటింటికీ మహాశక్తిపై ప్రచారం

ప్రజాశక్తి- అనకాపల్లి : జివిఎంసి 82వ వార్డు రెల్లి వీధిలో సోమవారం ఇంటింటికీ మహాశక్తి పథకంపై తెలుగు మహిళల ప్రచారం నిర్వహించారు. ముందుగా పోలమాంబ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వార్డులో ఇంటింటికీ వెళ్లి మహాశక్తి పథకాల కోసం మహిళలకు వివరించి కర పత్రాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కొణతాల రత్నకుమారి, శంకర్ల పద్మలత, మాజీ జడ్పిటిసి సకల రమణమ్మ, జిల్లా మహిళా అధ్యక్షులురాలు ఆడారి మంజు, పిట్ల దేవి, కోట్ని ఉమ, మళ్ల పద్మ, కూరాకుల భారతి, సేనాపతి స్వరూప పాల్గొన్నారు.

ఎంపీ లేదా ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలి

ప్రజాశక్తి-.అనకాపల్లి : సీనియార్టీని గుర్తించి తనకు ఎంపీ లేదా ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని టిడిపి సీనియర్ నేత, బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదంశెట్టి నీలబాబు కోరారు. అద్దంకిలో జరుగుతున్న లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొని, ఈ మేరకు లోకేష్‌కు దరఖాస్తు అందజేశారు. 40ఏళ్లుగా పార్టీని అంటిపెట్టుకుని అంకితభావంతో పనిచేస్తున్న తనకు అనకాపల్లి లేదా పెందుర్తి ఎమ్మెల్యే స్థానాన్నిగానీ, అనకాపల్లి ఎంపీ స్థానంలోగానీ పోటీకి అవకాశం కల్పించాలని కోరారు.

15లోగా డిపాజిట్లు వాపసు చేయకుంటే

30న విజయవాడ దిగ్బంధం

అనకాపల్లి కలెక్టరేట్ వద్ద అగ్రిగోల్డ్ బాధితుల అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆగస్టు 15 లోగా తమ డిపాజిట్లు చెల్లించుకుంటే 30న విజయవాడ దిగ్బంధం చేస్తామని అగ్రిగోల్డ్ బాధితులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం అనకాపల్లి కలెక్టరేట్ వద్ద అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన పది రోజులలో 10 నుంచి 20 వేల లోపు డిపాజిట్లు చెల్లిస్తామని, ఆరు నెలల్లో మొత్తం బాధితులందరికీ వడ్డీతో సహా చెల్లిస్తామని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి జగన్, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పడం దుర్మార్గమన్నారు. అగ్రిగోల్డ్ బాధితుల సంఘం జిల్లా అధ్యక్షులు కరణం మాణిక్యాలరావు అధ్యక్షతన జరిగిన నిరసనలో సంఘం గౌరవాధ్యక్షులు వై.ఎన్. భద్రం మాట్లాడుతూ లక్షలాది మంది బాధితులను నమ్మించి, వారి ఓట్లతో అధికారంలోకి వచ్చిన సిఎం జగన్ తక్షణం స్పందిచంకుటే గుణపాఠంతప్పదని హెచ్చరించారు. ప్రధాన కార్యదర్శి ముల్లెటి గోపాలరమణ, నాయకులు జెర్రిపోతుల దుర్గారావు, పి.శేషు, రామ అప్పారావు, ఎన్నం శెట్టి సూరిబాబు, చిన్నప్పారావు, మోహన్ రావు, చిన్నమ్మలు, రమణమ్మ, నాగమణి, నూకరత్నం, సత్యారావు, దేముడుబాబు, మూర్తి, మురళీ, రామాప్పారావు, నరసింహామూర్తి, రామకష్ణ,జయరాజు తదితరులు పాల్గొన్నారు. వీరికి సిపిఐ నాయకులు జల్లూరు నాగరాజు,తాకాసి వెంకటేశ్వరరావు, శ్రీరామదాసు అబ్బులు, కోరుమిల్లి శంకర్రావు, కోన లక్ష్మణ తదితరులు సంఘీభావం పలికారు. అనంతరం కలెక్టర్ రవిసుభాష్‌కు వినతిపత్రం అందజేశారు.

కలెక్టరేట్ : తీవ్రమైన ఆర్థిక మానసిక ఒత్తిడిలకు గురవుతూ ప్రతిరోజు చచ్చి బతుకుతున్న అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే డిపాజిట్లు సోము చెల్లించి కాపాడాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాకు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.మంగరాజు కార్యదర్శి ఎన్. మధుసూదనరావు, పాత్రుడు నాయకత్వం వహించారు. స్పందనలో కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా అగ్రిగోల్డ్ డిపాజిటర్లు అందరికీ, సొమ్మును చెల్లిస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీకృష్ణ యోగా సెంటర్ విద్యార్థులు

ప్రజాశక్తి- అనకాపల్లి : విశాఖపట్నం సీతమ్మధారలో ఆదివారం జరిగిన జిల్లాస్థాయి యోగా పోటీలలో తుమ్మపాల శ్రీకష్ణ యోగా సెంటర్ విద్యార్థులు పలు విభాగాల్లో బహుమతులు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఎనిమిది నుండి పది సంవత్సరాల గ్రూపులో బొడ్డు జయశ్రీ మొదటి బహుమతి, చదరం తేజశ్రీ రెండవ బహుమతి, తాచుపల్లి లోచన నాలుగో బహుమతి, గుర్రం విశ్వశ్రీ ఐదో బహుమతి, పెద్దాడ వర్షిని ఆరో బహుమతి, అలాగే 10 నుండి 12 సంవత్సరాల్లో వెలుటూరి వాసిని రెండవ బహుమతి, 18 నుండి 21 సంవత్సరాల విభాగంలో మాదేటి వైష్ణవి మొదటి బహుమతి, 45 సంవత్సరముల విభాగంలో బుదిరెడ్డి నర్సింగరావు ఫస్ట్ ప్లేస్, బుదిరెడ్డి నాగమణి మూడో బహుమతి సాధించారు. వీరంతా సెప్టెంబర్ 9, 10 తారీకుల్లో కర్నూల్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనారు. వీరిని గ్రామ సర్పంచ్ తట్టాపెంటయ్య నాయుడు, పంచాయతీ పాలకవర్గం,గ్రామ పెద్దలు కర్రీ వెంకట సన్యాసినాయుడు (బాబి), నడిపల్లి గణేష్ రావు, మార్టూరు కొండలరావు(అజయ్), పన్నీరు చంటి, ఎస్వీడీఎస్ కార్యదర్శి జోగి నాయుడు వేణుగోపాలస్వామి ఆలయ సంఘం సభ్యులు సత్కరించారు.

సంస్కృతి గ్లోబల్ స్కూల్ పూర్వ విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి -పరవాడ: సింగపూర్‌లో నాయంగ్ టెక్నాలజీకల్ యూనివర్సిటీ ప్రవేశపరీక్షలో ఆసియాలో 3వ ర్యాంక్, వరల్డ్ వైడ్‌గా 19వ ర్యాంక్ సాధించిన సంస్కృతి గ్లోబల్ స్కూల్ పూర్వ విద్యార్థి శ్రీమాన్ ప్రీత్‌ను సంస్కృతి గ్లోబల్ స్కూల్ చైర్మన్ పి.సూర్యనారాయణరెడ్డి అభినందనలు తెలిపారు. శ్రీమాన్ ప్రీత్ అభివృద్ధి పథంలో దూసుకుపోయి దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. శ్రీమాన్ తో పాటు అతని తల్లిదండ్రులు శిరీష, సత్య శ్రీనివాసరావులను అభినందించారు. ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి పాల్గొన్నారు.

జగన్నాధరావు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కార్యాలయంలో సోమవారం బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో 80వార్డు టిడిపి ఉపాధ్యక్షులు, సీనియర్ నేత ఆడారి జగన్నాధరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా జగదీష్ కేక్ కట్ చేయించి, దుశ్శాలువా, అమ్మవారి ఫోటోతో సత్కరించారు.కార్యక్రమంలో కుప్పిలి జగన్మోహన్, మళ్ళ గణేష్, విల్లూరి రమణబాబు, పొలిమేర నాయుడు, కర్రి మల్లేశ్వరరావు, పెంటకోట చంద్రరావు, బుద్ధ ఈశ్వరరావు, బుద్ధ విశ్వనాథం పెంటకోట శివరాం పాల్గొన్నారు.

ఘనంగా ధర్మశ్రీ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-చోడవరం : నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఎనలేని కృషి చేస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ధర్మశ్రీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు పప్పల జయదేవ్, ఎంపీపీ గాడి కాసులమ్మ, వైస్ ఎంపీపీ బుద్ధ గంగరాజు, బైన కుమారి ఈశ్వరరావు, మాజీ జెడ్‌పిటిసి బొడ్డేటి సూర్యనారాయణ, ఎంపిటిసి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి జల్లా అధ్యక్షుడు ప్రసాద్

దేవాలయ భూముల క్రయవిక్రయాలు నేరం

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండలంలోని మారేపల్లి గ్రామంలో నున్న దేవదాయశాఖ భూముల క్రయవిక్రయాలు చేయడం నేరమని దేవాదాయశాఖ అధికారి ఎం.శ్రీధర్ తెలిపారు మారేపల్లి రెవెన్యూ లో సర్వే నెంబర్లు 115 లో 23.15 ఎకరాలు, 120 లో 10.85ఎకరాలు 118/4 లో 6.25 ఎకరాలు, 17/7 లో 2.36 ఎకరాలు, 21/5 లో 35 ఎకరాలు, 22/17లో 4 సెంట్లు 22/18లో 35 సెంట్లు మొత్తంగా 46.54 ఎకరాలభూమి రామాలయానికి ఉందని, ఆయా భూములను కొన్నా అమ్మినా చట్టపరంగా నేరస్తులౌతారన్నారు. భూక్రయవిక్రయాల సమయంలో సందేహాలుంటే తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

పిహెచ్‌సి భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ పిహెచ్‌సి ఆవరణలో రూ.50 లక్షలతో చేపడుతున్న భవన నిర్మాణానికి స్థానిక ఎంపిపి రెడ్డి జగన్మోహన్, జెడ్‌పిటిసి ఈర్లే అనురాధ సోమవారం శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ నిధులతో చేపట్టనున్న భవనాన్ని నిర్ధేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో చోడువాడ ఎంపిటిసిలు రాజేష్, సూర్యనారాయణ, శివాజీ రాజు పాల్గొన్నారు.

రైవాడ రిజర్వాయర్ నీరు విడుదల

ప్రజాశక్తి- కె.కోటపాడు : రైతులకు ఖరీఫ్ సాగుకు రైవాడ జలాశయం ఎడమ, కుడి కాలువల ద్వారా 150 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు రైవాడ రిజర్వాయర్ మాజీ చైర్మన్ బొడ్డు తాతయ్య బాబు, ఎంపిపి రెడ్డి జగన్మోహన్, జడ్పీటీసీ అనురాధ తెలిపారు. రైతులకు మేలు చేసేందుకు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలునాయుడు సూచనలు మేరకు రిజర్వాయర్ నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. దేవరాపల్లి, కే. కోటపాడు మండలాల రైతులకు నీటి విడుదలతో మేలు జరుగుతుందన్నారు.

రిటైర్డు హెచ్‌ఎమ్‌కు సత్కారం

ప్రజాశక్తి -పరవాడ: మండలంలోని రావాడ పంచాయతీ ధర్మారాయుడుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీలక్ష్మీప్రసన్న సోమవారం ఉద్యోగవిరమణ చేశారు. రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు, మండల టిడిపి అధ్యక్షులు వియ్యపు చిన్న, వియ్యపు చిన్నా, పూలమాల, శాలువాతో ఆమెను సత్కరించారు.కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సారిపల్లి జోగి నాయుడు, కావలి వాసు, పులిమంతుల అప్పలరాజు, కుండ్రపు శ్రీనివాస్, మోటూరు వీరు నాయుడు, కొలగాని సాంబ,మేడిశెట్టి సోమి నాయుడు, చుక్క తాతారావు, మేడిశెట్టి మాణిక్యం, కారుకొండ పూర్ణా, సారిపల్లి సోమినాయుడు,గొలగాని బాబూరావు, పూడి దేవి, మోటూరు వెంకటలక్ష్మీ, పాల్గొన్నారు.

జివిఎంసి షాపుల వేలంలో అవకతవకలపై ఫిర్యాదు

ప్రజాశక్తి-అనకాపల్లి : జివిఎంసి అనకాపల్లి జోన్ పరిధిలో పెరుగు బజార్ షాపింగ్ కాంప్లెక్స్ వేలంపాటలో జరిగిన అవకతవకలపై ప్రధాన కమిషనర్, కలెక్టరుకు ఫిర్యాదు చేయనున్నట్టు ఉత్తరాంధ్ర చర్చ వేదిక నాయకులు బుద్ధ రాజేష్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ పెరుగు బజార్ షాపింగ్ కాంప్లెక్స్ 11 నెంబర్ షాప్ ని తొమ్మిది వేలకు వేలంపాటలో తాను పడుకున్నానని, దీనిపై తనకు అలాట్‌మెంట్ లెటర్ వచ్చినా, జీవీఎంసీ అధికారులు తనకు సమాచారం ఇవ్వకుండా క్యాన్సిల్ చేశారన్నారు. దీనిపై అడిగితే తాను స్పందించలేని సమాధానం చెబుతున్నారని, గజిట్ బుక్‌లో కూడా 11 నెంబర్ షాపు అలాట్‌మెంట్ వివరాలు లేవన్నారు. దీనిపై తనకు న్యాయం జరగకుంటే కోర్టును ఆశ్రయిస్తానంటున్నాడు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

ప్రజాశక్తి- అనకాపల్లి : అక్కిరెడ్డిపాలెం గ్రామ సచివాలయం తారకరామా కాలనీ జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు మంత్రి గుడివాడ అమర్నాథ్ కృషితో అరబిందో ఫార్మా సమకూర్చిన సైకిళ్లను సోమవారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఎంపిపి గొర్లి సూరిబాబు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నారపిన్ని ప్రసాద్, సచివాలయ కన్వీనర్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

తుమ్మపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, ఎంపీటీసీ సభ్యులు పంచదార్ల కన్నారావు, పన్నీరు వెంకటలక్ష్మి, భారతి పాల్గొన్నారు.

చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి

జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వెంకట శేషమ్మ

ప్రజాశక్తి-మాడుగుల:ఆచారాలు, సంప్రదాయాలు ఎన్ని ఉన్నప్పటికీ చట్టాలు తప్పనిసరిగా పటిష్టంగా అమలు చేయాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఎం వెంకట శేషమ్మ సూచించారు. కృష్ణంపాలెంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో సోమవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతూ, గిరిజన ప్రాంత ప్రజలకు, పేద ప్రజలకు న్యాయస్థానాలు ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేశాయని, చిన్న కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చునని సూచించారు. బాల్య వివాహాలు నేరమని, ఈ విషయంలో ఫిర్యాదు రాకున్నా స్థానిక అధికారులు ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలియ చేయాలని, లేదా వారు కూడా శిక్షార్హులు అవుతారన్నారు. బహు భార్యత్వం అనేక ప్రాంతాలలో ఉన్నప్పటికీ మొదటి భార్యకు విడాకులు ఇచ్చిన తర్వాతే రెండవ పెళ్లి చేసుకోవాలని లేదా శిక్షకు గురికాక తప్పదని ఆమె అన్నారు. ప్రజలు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడరాదని సూచించారు. తల్లిదండ్రులను సంరక్షించే బాధ్యత లేని పిల్లలకు వారి ఆస్తిలో హక్కు కోల్పోతారని తెలిపారు. ఆస్తి తనఖాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని న్యాయవాది శ్రీనాధు ప్రసాదరావు, లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం అయ్యే కేసులు వాటి వివరాలు న్యాయవాది సీతా వెంకటరావు, ప్రామిసరీ నోట్లు వాటి వివరాలు జాగ్రత్తలు తదితర విషయాల పట్ల న్యాయవాది గంజి కృష్ణమూర్తి నాయుడులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సింహాద్రి ఎస్సై దామోదర్ నాయుడు, నాయుడు, విఆర్ఓ సత్యనారాయణ, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి

సామిల్లు యజమానుల నిరసన

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:తమపై వేధింపులు తగదంటూ సామిల్లు యజమానులు సోమవారం స్థానిక అటవీ శాఖ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. సామిల్లులపై వేధింపులకు వ్యతిరేకంగా జిల్లా అటవీశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని సామిల్లుల యజమానులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అటవీ శాఖ అధికారులు నిత్యం సామిల్లులపై దాడులు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లేనిపోని కేసులు తమపై బనాయిస్తూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా దాడులు ఆపాలని, డీఎఫ్ఓ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. సామిల్లు యజమానులందరినీ ఒకే విధంగా చూడాలని, కొందరిని మాత్రమే వేధింపులకు గురి చేస్తున్నారని, ఇది తగదని అన్నారు.

నగదున ఇస్తున్న సంఘం ప్రతినిధులు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-రోలుగుంట:రోలుగుంట మండలం బుచ్చంపేట గ్రామపంచాయతీకి సంబంధించి బుచ్చింపేట గ్రామంలో శెట్టిబలిజలకి సంబంధించిన వారందరూ ఒక సంఘంగా గతంలో ఏర్పడ్డారు. ఈ సంఘానికి సంబంధించి దారాప్రసాద్ ఇటీవల మృతి చెందటంతో కుటుంబ సభ్యులకి భరోసాను కల్పిస్తూ తన సేవా కార్యక్రమంలో భాగంగా సొంత నిధులతో రూ.5వేలను అందజేశారు. అదేవిధంగా వీరి ఇద్దరు కుమారుల్లో ఒక కుమారునికి విద్యాపరంగా భవిష్యత్తులో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని భరోసాని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు దొడ్డి లావరాజు, వడిసెల గంగబాబు, చిన్ని, నాగరమణ, పోలవరపు లోవరాజు, పోలవరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పరమేష్

పొదుపుతో ఆర్థిక భరోసా

ప్రజాశక్తి-మాడుగుల:మహిళలకు పొదుపు ఎంతో అవసరమని, భవిష్యత్‌కు ఉపయోగమని మానస మహాలక్ష్మి మహిళ సొసైటీ సిఈఓ వి.పరమేశ్వర రావు అన్నారు. సోమవారం మాడుగుల సంస్థ కార్యాలయంలో పడాల అమ్మాజి అధ్యక్షతన 23 వ వార్షికోత్సవ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తమ సంస్థ గ్రామాలలో మహిళలను సభ్యులుగా చేర్చి, పొదుపు చేయించి తద్వారా తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తున్నామని సూచించారు. తద్వారా మహిళల కుటుంబాలు విద్య, వైద్య, వివాహ, వ్యవసాయ పనులు నిమిత్తం రుణాలు ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. మహిళ సభ్యులు మృతి చెందితే రూ. 10 వేల భీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మరణించిన వారికి దహన కార్యక్రమాల కోసం వేయి రూపాయలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు దేవి, మాధవి, భవాని, మహాలక్ష్మి, సభ్యులు దేవి, రూప, హేమ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు సహకరించాలి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణను ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం స్వయంగా ఎమ్మెల్యే రంగంలోకి దిగారు. పెదబొడ్డేపల్లి పెద్దమదుం నుంచి రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారులను కలిసి రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరారు. ఈ మేరకు నిరభ్యంతర పత్రాలపై సంతకాలు తీసుకున్నారు. గత ప్రభుత్వంలో 120 అడుగులకు మార్కింగ్ ఇచ్చారని గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత దీన్ని 100 అడుగులకు చేయాలని నిర్ణయం తీసుకొని నిధులు కూడా మంజూరు చేయించామని చెప్పారు. పట్టణంలో భవన యాజమానులు 80 అడుగులకు రోడ్డు కుదించాలని కోరారని, దీంతో భవిష్యత్లో ప్రయోజనం ఉండదని భావించామని చెప్పారు. భవన యాజమానులు కూడా తీవ్ర స్థాయిలో నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో 90 అడుగులకు రోడ్డు విస్తరణ చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనికి భవన యాజమానులు సానుకూలంగా స్పందించి నిరభ్యంతర పత్రాలు ఇస్తున్నారని ఎమ్మెల్యే గణేష్ తెలిపారు. కొందరు భవన యాజమానులు రోడ్డు విస్తరణ అడ్డుకోవాలని దురుద్దేశ్యంతో ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, కమిషనర్ కనకారావు, టౌన్ సిఐ గణేష్, వైసిపి నాయకులు తమరాన శ్రీనివాసరావు, ఏకా శివ, మాకిరెడ్డి బుల్లిదొర, వీరమాచినేని జగదీశ్వరి, లగుడు స్వామి, దేవత అరుణ, షేక్ రోజా, భేతిరెడ్డి విజయ్ శేషు, దనిమిరెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.

అంగీకార పత్రాన్ని ఇస్తున్న వ్యాపారస్తులు

స్కూల్ ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి-రోలుగుంట:రోలుగుంట మండలం లోసింగి గ్రామంలో స్కూల్ ఏర్పాటు చేయాలని టీచర్‌ను నియమించాలని సోమవారం జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు మాట్లాడుతూ, లోసింగి గ్రామంలో 250 మంది కోందు తెగ ఆదివాసి గిరిజనులు జీవిస్తున్నారన్నారు. ఇక్కడి నుంచి స్కూల్‌కి వెళ్ళాలంటే 5 కిలోమీటర్ల వరకు నడుచుకుంటూ వెళ్లాలని, పిల్లలకు ఒక స్కూల్ ఏర్పాటు చేసి ఒక టీచర్‌ని నియమించాలన్నారు. దీనిపై ప్రభుత్వ విప్ ధర్మశ్రీ హామీ ఇచ్చారనీ, అమలు కాలేదన్నారు. ఒక కిలోమీటర్ పరిధిలో 40 మంది పిల్లలు ఉన్నారని, టీచర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రత్యేక స్కూల్ ఏర్పాటుపై జిల్లా విద్యాశాఖాధికారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కళ్యాణం, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పాంగి సూరిబాబు, కిల్లో నరసయ్య, గిరిజన నాయకులు పెదగరువు పాల్గొన్నారు.

జనసేన నేతల విరాళం

ప్రజాశక్తి- మాడుగుల:విద్యుత్ షాక్ తో మృతి చెందిన జన సేన కార్యకర్త కుటుంబానికి సోమవారం ఆ పార్టీ నేత రాయపు రెడ్డి కృష్ణ అధ్వర్యంలో విరాళం అందజేశారు. ఎం.కృష్ణాపురం గ్రామానికి చెందిన చిత్రాల రాజ్ కుమార్ విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేస్తుండగా ఇటీవల మృతి చెందాడు. దీంతో ఆయన కుటుంబానికి 23 వేల రూపాయల ఆర్థిక సహాయం గ్రామ జన సైనికుడు అజిత్ కుమార్ భూపతి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో గట్ట రామారావు, కోన శ్రీను, రోబ్బా మహేష్, గుమ్మాల నానాజీ, దాసరి అచ్యుతరావు, రామకృష్ణ, హరి బాల కృష్ణ, గణేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నగదును అందజేస్తున్న జనసేన నేతలు

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి-చీడికాడ:మండలంలోని జైతవరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో గండేపల్లి చెల్లిబాబు (36) మరణించడంతో వైయస్సార్ భీమా తక్షణ సహాయంగా రూ.10 వేలను భార్య సంతోష్ కి గ్రామ సర్పంచ్ కోడూరు సత్యవతి, మాజీ ఎంపీటీసీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు కురచా కుమారి చేతుల మీదుగా అందజేశారు. వైఎస్ఆర్ బీమాతో ఎంతో లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ డి.దేవి, గ్రామ పశు వైద్య సహాయకులు మార్త శ్రీనివాసరావు, రమణబాబు, నాయకులు కోడూరు గోవిందరావు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

బీమా నగదు అందజేస్తున్న సర్పంచ్

మాట్లాడుతున్న అధికారులు

పౌర హక్కులపై అవగాహన

ప్రజాశక్తి- కోటవురట్ల: జాతి, మతం ఇతర వ్యక్తిగత లక్షణాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ పౌర హక్కుల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు. సోమవారం పీకే పల్లి గ్రామంలో సర్పంచ్ ఎడగల బెన్నమ్మ ఆధ్వర్యంలో తహసిల్దారు జానకమ్మ, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మానవ హక్కులు, సంక్షేమ పథకాలపై హక్కులు, పౌర స్వేచ్ఛలు, సమానత్వం, ఓటు హక్కు, భూ హక్కు, చట్టాలు తదితర అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి సుబ్రహ్మణ్యం, సాంఘిక సంక్షేమ అధికారి రాజ్యలక్ష్మి, వీఆర్వో మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న గిరిజనులు

25వ రోజుకు రిలే దీక్షలు

ప్రజాశక్తి-కోటవురట్ల:అణుకు గిరిజన గ్రామానికి రహదారి, పాఠశాల సౌకర్యం కల్పించాలంటూ చేపట్టిన దీక్ష సోమవారం నాటికి 25వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గిరిజనులు రహదారి, పాఠశాల సౌకర్యం కల్పించాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డేవిడ్ రాజు గిరిజనులు పాల్గొన్నారు.

ఓటరు సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది

చురుగ్గా ఓటర్ల సర్వే

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని జోగంపేట గ్రామ పంచాయతీ బూత్ నెంబర్ 27లో ఓటర్ సర్వే చురుగ్గా సాగుతోంది. ఓటర్ లిస్టులో మరణాలు గుర్తించి తొలగించారు. 18 సంవత్సరాల నిండిన వారు దరఖాస్తు చేసుకోవాలని బూత్ లెవెల్ ఆఫీసర్ ఈర్ని జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ అసిస్టెంట్ గాది అప్పలనాయుడు (చిన్ని) పాల్గొన్నారు.

శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పాయకరావుపేట:విశాఖ యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30న సీతమ్మధార కృష్ణా మందిర్ (విశాఖ)లో జరిగిన విశాఖపట్నం డిస్ట్రిక్ట్ యోగా ఛాంపియన్‌షిప్ 2023 పోటీల్లో స్థానిక శ్రీ ప్రకాష్ విద్యార్థులు 8 మంది ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సెప్టెంబర్ 10న కర్నూలులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు యోగా పోటీలకు ఎంపికయ్యారని విద్యా సంస్థల సీనియర్ ప్రిన్సిపల్ ఎం.వి.వి.ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సి.హెచ్.వి.కె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ అపర్ణ, అకడమిక్ ఇంచార్జిలు కె.లక్ష్మీ నీలాదేవి, సంధ్యారాణి, యోగా గురువు సురేష్ తదితరులు అభినందించారు.

సర్టిఫికెట్లను చూపుతున్న విద్యార్థులు

మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు విడుదల

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు విడుదల అయినట్లు ఎమ్మెల్యే గణేష్ తెలిపారు. సోమవారం మున్సిపాలిటీలోని 27వ వార్డు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెట్ల గణేష్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలో పది సచివాలయాల పరిధిలో రెండు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలో 17 సచివాలయాలు ఉన్నాయని 15 సచివాలయాలు పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించామన్నారు. గుర్తించిన అభివృద్ధి పనులకు సంబంధించి రెండు కోట్ల రూపాయలు విడుదల అయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, టౌన్ వైఎస్ఆర్ అధ్యక్షుడు ఏక శివ, 27వ ఇంఛార్జి కొణతాల వరలక్ష్మి, 23వ ఇంఛార్జి కణితి అన్నపూర్ణ, పెట్ల నాయుడు, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, మున్సిం సంచార జాతుల స్టేట్ డైరెక్టర్ చోటి, మున్సిపల్ కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, సిరస పల్లి నాని, కో ఆప్షన్ కౌన్సిలర్ షేక్ రోజా, లగుడు స్వామి , వైసిపి మహిళా విభాగం టౌన్ అధ్యక్షురాలు గణమ్మ, , కార్యదర్శి లలిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శారద, దనిమిరెడ్డి నాగు, సీనియర్ వైసీపీ నాయకులు గుడ బండి నాగేశ్వరరావు, దేవత అరుణ పాల్గొన్నారు.

బిజెపి సహకారంతోనే మణిపూర్‌లో అల్లర్లు

నర్సీపట్నంలో ఆందోళన చేపడుతున్న క్రైస్తవులు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: మణిపూర్ రాష్ట్రంలో గత రెండు నెలలుగా క్రైస్తవులపై సాగుతున్న దాడులు, అరాచకాలకు నిరసనగా సోమవారం నర్సీపట్నంలో క్రైస్తవ సంఘాలు గళమెత్తాయి. క్రైస్తవ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ఎత్తున శాంతి ర్యాలీ, మానవహారం నిర్వహించారు. స్థానిక సిబిఎం కాంపౌండ్ నుండి సిఎంఆర్ షాపింగ్ మాల్ వరకు ర్యాలీ చేపట్టారు. ర్యాలీగా నడుస్తూ ప్రతి కూడలిలో శాంతి ప్రార్థనలు చేశారు. స్థానిక అబిద్ సెంటర్, శ్రీ కన్య కూడలిలో మానవహారాలు ఏర్పాటు చేశారు. మణిపూర్ రాష్ట్రంలో శాంతి నెలకొల్పాలని, రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సంఘాల నాయకులు మాట్లాడుతూ, మణిపూర్ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం సహకారంతో క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు. క్రైస్తవ బిడ్డలను అన్యాయంగా చంపేశారని, మహిళలను నగ్నంగా ఊరేగించారన్నారు. దైవ సేవకులను పొట్టన పెట్టుకున్నారని, చర్చిలను కూల్చివేశారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన వారందరికీ సత్వర న్యాయం అందించాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి అక్కడ ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిషప్ జీవన్ రాయ్, ఈఎస్ ప్రమోద్ కుమార్, ఎం.కృప సెల్వన్ (కొండలరావు), పాస్టర్లు ప్రేమ్ కుమార్, పి.బెంజిమెన్, ఎల్.అర్జునరావు, పీలా వెంకటలక్ష్మి (విశాఖ) అమృతవల్లి, బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నాగరాజు పాల్గొన్నారు.

ఆరిలోవ : మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు నిరసనగా విశాఖ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ ఆధ్వర్యాన సోమవారం పెద్ద ఎత్తున మహిళలు నిరసన ర్యాలీ చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ ఆరిలోవ కాలనీ నుంచి టిబిసి పాయింట్ మీదుగా బాలాజీనగర్, తోటగరువు పెదగదిలి కూడలి వరకు ర్యాలీ చేశారు. బిఆర్‌టిఎస్ రోడ్డు పెదగదిలి కూడలిలో మహిళలు మానవహారం నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఆన్ మరియా, సిస్టర్ అనిత, సిస్టర్ నిర్మల, సిస్టర్ రోజ్ జోస్, సిస్టర్ సునీత పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు రైల్వే జోన్‌పై..

ముఖ్యమంత్రి వైఖరి స్పష్టం చేయాలి

వామపక్షాల ఆధ్వర్యాన విశాఖలో నిరసన

నిరసన చేపడుతున్న వామపక్షాల నేతలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ ఉక్కు, రైల్వే జోన్‌పై ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి తన వైఖరిని స్పష్టం చేయాలని వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌పై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకంపై ఏది లాభం అయితే అది చేస్తామని ప్లాంట్ అమ్మకపు చర్యలను బలపరిచిన పురంధరేశ్వరి వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. వాల్తేరు డివిజన్‌తో కూడిన రైల్వేజోన్, విభజన హామీలను బిజెపి ప్రభుత్వం అమలు చేయకపోతే ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అదానీ గంగవరం పోర్టు కార్మికులకు చేస్తున్న ద్రోహాన్ని ఎండగట్టారు. స్టీల్‌ప్లాంట్‌ను అమ్మే చర్యలను వెనక్కు తీసుకోవాలన్నారు. అదానీతో కేంద్రంలోని బిజెపి సర్కారు కుమ్మక్కయి స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తికి తీవ్ర ఆటంకాలు సృష్టిస్తోందన్నారు. తక్షణం గంగవరం పోర్టు నుంచి అదానీని గెంటివేయాలని, రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ పోర్టు ట్రస్టు భూములను కేంద్రం రహేజా సంస్థకు చెందిన మాల్‌కు కారుచౌకగా కట్టబెడితే దానిని రాష్ట్ర ముఖ్యమంత్రి అడ్డుకోకుండా శంకుస్థాపనకు రావడాన్ని దుయ్యబట్టారు. బిజెపికి వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మద్దతుగా నిలిచి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టడాన్ని తప్పుపట్టారు. కార్యక్రమంలో ఎంసిపిఐ (యు) నాయకులు కె.శంకరరావు, సిపిఐ (ఎంఎల్) ప్రజాపోరు నాయకులు కె.దేవా, సిపిఎం, సిపిఐ నాయకులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎస్‌కె.రెహమాన్, ఎ.విమల, కె.కుమారి, పి.చంద్రశేఖర్, ఎం.సుబ్బారావు, యుఎస్ఎన్.రాజు, యు.నాగరాజు, కె.సత్యనారాయణ, సిఎన్.క్షేత్రపాల్ పాల్గొన్నారు.

రసాభాసగా మున్సిపల్ సమావేశం

ప్రశ్నిస్తున్న కౌన్సిలర్లు, (ఇన్‌సెట్‌లో చైర్ పర్సన్

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం సోమవారం అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్ల వాగ్వాదాలతో దద్దరిల్లింది. 20వ వార్డు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ రామరాజు మాట్లాడుతూ, తన వార్డులో గత మూడున్నర సంవత్సరాల నుంచి ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదన్నారు.ముఖ్యంగా తమ గ్రామం లింగాపురం గ్రామానికి అప్రోచ్ రోడ్డు, తాగునీరు కల్పన వంటి సదుపాయాలు కల్పించలేదన్నారు. పారిశుధ్యం కూడా మెరుగు పరచుకోలేక పోయానని వాపోయానని తన చెప్పుతో తానే కొట్టుకున్నారు. ఈ సంఘటనతో సమావేశ మందిరంలో కౌన్సిలర్లు, చైర్పర్సన్, అధికారులు అవాక్కయ్యారు. గడిచిన మూడు సంవత్సరాల కాలంలో తనను ఎన్నుకున్న ప్రజలకు ఏమి న్యాయం చేయలేక పోయానని, గిరిజన గ్రామంలో తాము పుట్టడమే తప్పా అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. గ్రామానికి రోడ్డు కూడా వేయించుకోలేకపోయినని, వీధి కుళాయిలు, వీధిలైట్లు వేయించలేని దౌర్భాగ్య పరిస్థితి నెల కొందన్నారు. దీంతోనే, చెప్పుతో కొట్టుకున్నానని అనగా వైసిపి కౌన్సిలర్లు హేళన చేయడం తనను బాధించిందని రామరాజు వాపోయారు. అలాగే పలు సమస్యలపై టిడిపి, వైసిపి కౌన్సిలర్ల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది. వైస్ చైర్మన్ అప్పలనాయుడు జోక్యం చేసుకుంటూ, తెలుగుదేశం హయాంలో ఎమ్మెల్యే, మంత్రులుగా చేసిన కాలంలో అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడంతోనే మీ పార్టీకి చెందిన కౌన్సిలర్ చెప్పుతో కొట్టుకోవాల్సి వచ్చిందని తీవ్ర స్థాయిలో విరుచుక పడ్డారు. గతంలో ప్రతిపక్ష కౌన్సిలర్ల వార్డ్‌లలో అభివృద్ధి కోసం ,ఎంత ప్రాధేయ పడినా టిడిపి పాలకవర్గం పట్టించుకోలేదన్నారు.ఈ సమయంలో టిడిపి కౌన్సిలర్ మధు తీవ్రస్థాయిలో వైసిపి కౌన్సిలర్ల పై విరుచుకుపడ్డారు. సమస్య గురించి అడిగితే గతం గురించి మాట్లాడటం కరెక్ట్ కాదన్నారు. దీంతో అరుపులు, కేకలు, ఆరోపణలు ప్రత్యారోపణలతో సమావేశం దద్దరిల్లిపోయింది.

నిధుల్లేకుండా నిర్మాణాలెలా..!

-ప్రాధాన్యతల్లోలేని అంగన్‌వాడీ భవనాలు

-అద్దె భవనాల్లో అసౌకర్యాలు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ప్రభుత్వ ప్రాధాన్యతల్లో అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణాలు లేకపోవడంతో జిల్లాలో వీటి పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. జెడ్‌పి సమావేశాల్లో వీటి గురించి పలువురు ప్రజాప్రతినిధులు లేవనెత్తినా పనులు మాత్రం ఆశించిన స్థాయిలో జరగడం లేదు.

మాడుగుల మండలంలోని కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా లేదని ఈ ఏడాది మే 31న జరిగిన జిల్లా ప్రజా పరిషత్ ఐదో స్థాయి సంఘం సమావేశంలో వి.మాడుగుల జెడ్‌పిటిసి కిముడు రమణమ్మ ప్రస్తావించారు. ఫ్యాన్ సౌకర్యంలేదని మరొకరు లేవనెత్తారు. ప్రజా ప్రతినిధులు తమ పరిధిలోని వేదికల్లో స్థానిక ప్రజల సమస్యలపై మాట్లాడుతున్నా, నిధుల్లేమితో ఆ సమస్యలు పరిష్కారం కావడంలేదు. ప్రభుత్వ ప్రాధాన్యతల ఆధారంగా పనులు జరుగుతున్నాయి తప్ప సమస్య తీవ్రతను బట్టి పనులు చేపట్టడంలేదు. ప్రభుత్వ ప్రాధాన్యతల్లో అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణాలు లేకపోవడంతో పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. కనీస సౌకర్యాల్లేని అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. జిల్లాలో మహిళా, శిశు సంక్షేమ శాఖ పరిధిలో తొమ్మిది ఐసిడిఎస్ ప్రాజెక్టులు, 1725 మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు, 183 మినీ అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. 1908 అంగన్‌వాడీ కేంద్రాల్లో సొంత భవనాలు కలిగినవి 836 వున్నాయి. అద్దె భవనాల్లో 639, ప్రభుత్వ పాఠశాలలు, ఇతర భవనాల్లో 433 కేంద్రాలు నిర్వహిస్తున్నారు. అద్దె భవనాల్లో నడుపుతున్న 639 అంగన్‌వాడీ కేంద్రాల స్థానంలో తొలి దశలో 359 సొంత భవనాలు మంజూరయ్యాయి. ఆర్‌ఐడిఎఫ్, ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపొనెంట్, నాడు-నేడు నిధులతో ఈ భవన నిర్మాణాలు చేపట్టాల్సివుంది. అంగన్‌వాడీ కేంద్రాల కంటే సచివాలయ భవన నిర్మాణాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడంతో ఈ కేంద్రాల నిర్మాణాలు నెమ్మదయ్యాయి. దీనికితోడు భవన నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు చొప్పున ఇవ్వాల్సిన నిధులు మహిళా, శిశు సంక్షేమశాఖ నుంచి రాలేదు. దీంతో అంగన్‌వాడీ భవన నిర్మాణాలు పూర్తికావడంలేదు. ఉపాధి హామీ పథకం నిధుల కింద 218 అంగన్‌వాడీ భవన నిర్మాణాలు పూర్తిచేయాల్సివుండగా, ఇంతవరకు 20 భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. 198 భవన నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. వివిధ పథకాల కింద మంజూరైన 359 భవనాలకు 69 పూర్తికాగా, ఇంకా 290 భవనాల పనులు వివిధ దశల్లో వున్నాయి. 1908 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరు నుంచి 36 నెలల మధ్య పిల్లలు 46,069 మంది, మూడేళ్ల నుంచి ఆరేళ్ల పిల్లలు 23,631 మంది, గర్భిణులు, బాలింతలు 20 వేల మంది లబ్ధిపొందుతున్నారు. పేద కుటుంబాలకు చెందిన వీరికి కనీస మౌలిక సదుపాయాలతో కూడిన అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణాలను పూర్తిచేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేకపోవడం విచారకరం.

కశింకోట మండలం బంగారయ్య పేట అంగన్‌వాడీ కేంద్రం